సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
19 వ వసంతంలోకి ...
రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్
శనివారం 25 అక్టోబర్ 2025 : పేజీలు 11


### మత్స్యకారుల కుటుంబాలు

# ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్రవ్యాప్తంగా మత్స్యకారుల జీవనోపాధికి 123 కోట్ల నిధులు మంజూరు చేశాం...
- కోటి 40 లక్షలతో ప్రతి సభ్యుడికి ఉచిత బీమాకు ప్రభుత్వం నిర్ణయం
- అర్హులందరికీ సంఘంలో మెంబర్షిప్‌కు అనుమతి ఇస్తాం
- రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, క్రీడల, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి వాకిటి శ్రీహరి



కోటపల్లి చెరువులో చేప పిల్లలను వదులుతున్న మంత్రి తదితరులు

**కోటపల్లి మేజర్ న్యూస్ (అక్టోబర్ 24):** మత్స్యకారుల కుటుంబాలు ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య , క్రీడలు యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవా రం కోట్ పల్లి ప్రాజెక్టులో చేప పిల్లల విడుదల ప్రారంభో త్సవ కార్యక్రమానికి తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తో కలిసి రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కోట్ పల్లి చెరువులో మూడు రకాలతో కూడిన 10 లక్షలపై చిలుకు చేప పిల్లలను వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, అధికారులతో కలిసి వదిలారు. మిగతా 3లో



కోసేందుకు సిద్ధంగా ఉన్న పత్తి పంట

# కొనుగోళ్లకు రెడీ

- పత్తి కొనేందుకు సిపిఐ ఆధ్వర్యంలో 12 కేంద్రాలు
- షాద్‌నగర్‌లో అందుబాటులోకి వచ్చిన జిన్నింగ్ మిల్లులు
- ఈసారి 348 మెట్రిక్ టన్నుల సేకరణె లక్ష్యం
- రైతుల్లో గుబులు పుట్టిస్తున్న తేమశాతం
- ఎనిమిది కంటే తక్కువ ఉంటేనే మద్దతు ధర
- కంపాస్ కిసాన్ యాప్‌లో రైతులు ఎంట్రీ చేయించుకుంటేనే కాంటా
- భారీ వర్షాలకు తగ్గిన దిగుబడి
- ఎకరంకు 8 క్వింటాళ్లు వస్తే గగనమే

**రంగారెడ్డి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 24) :** పత్తి కొనుగోళ్లకు జిల్లా యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. సీసీఐ ఆధ్వర్యంలో జిల్లాలో 12 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని నిర్ణయించారు. శుక్రవారం జిల్లాలోని షాద్‌నగర్‌లో ఓ కేంద్రాన్ని రైతులకు అందుబాటులోకి తీసుకు వచ్చారు. అమ్మకాలకు వచ్చే రైతుల కోసం అధికారులు అన్ని సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు మార్కెట్‌లో మంచినీటి సౌకర్యంతో పాటు రాత్రి వేళలో బస చేసేందుకు ఏర్పాటు చేశారు. మిగతా 2లో

### కరెంటు బిల్లులే చాలు

# ప్రభుత్వ భూమి పట్టా..

- రియల్టర్లు, స్థానిక రాజకీయనాకులతో కలిసి సబ్-రిజిస్ట్రార్ నయా దందా.!
- ప్రభుత్వ భూమి కబ్జా చేసి కరెంటు మీటరు తెచ్చుకుంటే చాలు...
- ఆ బిల్లు ఆధారంగా రిజిస్ట్రేషన్ చేసేసుకోవచ్చు
- ఇందుకు సారుకు ఇంత చొప్పున సమర్పించుకుంటే చాలు.?
- ఈ తతంగంలో కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమి ఖాళీ
- బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్‌లోని గంధంగూడ సర్వే నెం. 62లో దర్జాగా సాగుతున్న దందా
- ఇదేంటని అడిగితే... పొంతన లేని సమాధానం చెబుతున్న సబ్-రిజిస్ట్రర్

గండిపేట్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 22) : 2 లో




# కరెంటు బిల్లులే చాలు
# ప్రభుత్వ భూమి పట్టా..

- రియల్టర్లు, స్థానిక రాజకీయనాకులతో కలసి సబ్-రిజిస్ట్రార్ నయా దందా.!
- ప్రభుత్వ భూమి కబ్జా చేసి కరెంటు మీటరు తెచ్చుకుంటే చాలూ...
- ఆ బిల్లు ఆధారంగా రిజిస్ట్రేషన్ చేసేసుకోవచ్చు
- ఇందుకు సారుకు ఇంత చొప్పున సమర్పించుకుంటే చాలు.?
- ఈ తతంగంలో కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమి ఖాళీ
- బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్‌లోని గంధంగూడ సర్వే నెం. 62లో ధర్జాగా సాగుతున్న దందా
- ఇదేంటని అడిగితే... పొంతన లేని సమాధానం చెబుతున్న సబ్-రిజిస్టర్



**గండిపేట్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 22) :** కంచే చేను మేస్తే ఇక కాపుకాసేది ఎవ్వరనే చందంగా... ప్రభుత్వ స్థలాలని కాపాడె అధికారులే దానిని ఎలా ఖాజేయాలో అక్రమార్కులకు మార్గాలు చూపిస్తూ... విచ్చల విడిగా వ్యవహరిస్తూన్నారు. దలారులు, స్థానిక నాయకులకు కొమ్ముకాస్తూ... కోట్లాది రూపాయల ప్రభుత్వం భూములను కొట్లగొట్టేస్తున్నారు. అందుకు ప్రధానంగా రాజేంద్రనగర్ సబ్-రిజిస్ట్రారే కథ, స్క్రీన్ ప్లే, డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారనేది స్థానికుల నుంచి వినిపిస్తున్న గాసిప్స్. ఈ వ్యవహారం బంగారానికంటే కూడా విలువైన ప్రభుత్వం భూములు కలిగి ఉన్న బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గంధం గూడలో చోటు చేసుకుంటుంది. వివరాల్లోకి వెళితే... గంధంగూడ సర్వే నెంబర్ 62లోని ప్రభుత్వ స్థలంలో కొంత భాగం గతంలో ప్రభుత్వమే నిరుపేదలకు 60 గజాల స్థలాలుగా విభజించి ఇళ్ల స్థలాలను కేటాయించింది. దీన్ని ఆసరాగా చేసుకొని స్థానిక ప్రజాప్రతినిధులు రియల్టర్లు కుమ్మక్కై ఇప్పుడక్కడ ఖాళీగా ఉన్న స్థలానికి నకిలీ పత్రాలను సృష్టించి కబ్జాలు చేస్తూన్నారు.

**పక్కా ప్లాన్‌తో...**



అలా చేసిన స్థలాల్లో ఓ చిన్న నిర్మాణం చేపట్టి ఎలాగోలా కరెంటు మీటర్ తెప్పించుకుంటున్నారు. ఆ మీటర్ నంబర్‌నే ఆధారంగా చేసుకుంటూ... రియాల్టర్లకు, స్థానిక నాయకులకు కొమ్ము కాస్తున్న సబ్-రిజిస్ట్రార్ రిజిస్ట్రేషన్ కానిచ్చేస్తున్నారు. అప్పనంగా కబ్జా చేస్తున్న స్థలాన్ని అమాయకులకు కట్టబెడుతూ... రియల్టర్లు, అధికారులు కోట్లు కూడబెట్టుకుంటున్నారు. ఇలా వందల కొద్ది నకిలీ పత్రాలను సృష్టించి ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తున్నారు. తక్కువ ధరలకే స్థలాలు దొరకడంతో అది ప్రభుత్వ స్థలమా.? పట్టా స్థలము అని తెలియని అమాయక ప్రజలు లక్షల రూపాయలు వేచించి కొనుగోలు చేస్తున్నారు.

**కనీసం పట్టించుకోని రెవెన్యూ అధికారులు**

ఇంత జరుగుతున్నా ప్రభుత్వ భూమిని కాపాడవల్సిన రెవెన్యూ అధికారులు కనీసం దృష్టి పెట్టడం లేదు. ఏదైనా స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయాలి అంటే భూమిని రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి స్టాంపు పేపర్‌పై సెల్ డిడ్ తయారు చేయాలి. తర్వాత కొనుగోలుదారు విక్రయిత మరియు ఇద్దరు సాక్షులు అవసరమైన పత్రాలు మరియు ఫోటోలతో సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్లి నమోదు చేయించుకోవాలి. లావాదేవీ వివరాలతో సేల్ డీడ్ గిఫ్ట్ మొదలైన టైప్ చేయించాలి. డిడ్ తో పాటు కొనుగోలుదారు మరియు గుర్తింపు ఐడి ప్రూఫ్ లను ఫోటోలను సమర్పించాలి. కార్యాలయంలోని అధికారి పత్రాలను తనిఖీ చేసి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేస్తారుకానీ ఇవి ఇమేమీ రాజేంద్రనగర్ సబ్ రిజిస్టర్‌కు అక్కరలేదు. కేవలం రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి వచ్చేవారిని ఆకర్షించి అధికారులకు కావలసినంత ఇచ్చుకుంటూ. ప్రభుత్వ స్థలాలను రిజిస్ట్రేషన్ పూర్తి చేసేస్తున్నారు. ప్రభుత్వ స్థలాల సర్వే నెంబర్లను వేయకుండా. నిషేధిత స్థలాల వివరాలు తెలుపకుండా. పత్రాలను తారుమారు చేస్తూ అధికారులకు అవినీతి అక్రమాల మరకలు అంటకుండా అధికారులను కాపాడుకుంటూ రిజిస్ట్రేషన్ ప్రక్రియలను మూడు పూలు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారు. వీరి కారణంగానే గంధంగూడలోని ప్రభుత్వ స్థలాలు రిజిస్ట్రేషన్ అవుతున్నాయని స్థానికులు బహిరంగంగానే ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఆ విషయంపై రాజేంద్రనగర్ సబ్-రిజిస్టర్‌ను మేజర్‌న్యూస్ వివరణ కోరగా... మా వద్దకు వచ్చే రిజిస్ట్రేషన్ పత్రాలను పరిశీలించిన తరువాతనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేస్తున్నామని, అది ప్రభుత్వ స్థలమా ప్రైవేట్ స్థలమా అనే విషయం తమకు తెలియదని. రూల్ 58 ప్రకారం రిజిస్ట్రేషన్ చేయించుకునే వారి స్థలాలను పరిశీలించే అధికారం తమకు లేదని చెప్పడం కొనమెరుపు.






भारतीय गैर न्यायिक
एक सौ रुपये
Rs. 100
रु. 100
ONE HUNDRED RUPEES
भारत INDIA
INDIA NON JUDICIAL
BT 319096

తెలంగాణ तेलंगाना TELANGANA

V. SREE LAKSHMI
LICENSED STAMP VENDOR
RAJENDRANAGAR, RANGA REDDY DISTRICT

**GIFT SETTLEMENT DEED**
**(IN FAVOUR OF WIFE)**

THIS GIFT SETTLEMENT DEED is made and executed on this the **04TH** day of **OCTOBER , 2025,** at S.R.O, Rajendranagar, R.R.Dist, T.G, By:-

**SRI. BHERI RAJU, S/O. SRI. BHERI RAMULU,** aged about 40 years, Occupation: Pvt. Employee, R/o. H.No.18-62/120, Venkateshwara Nagar Colony, Gandhamguda Village, Bandlaguda Jagir Municipal Corporation, Gandipet Mandal, R.R.Dist, T.G-500091, Aadhaar No.2262 3419 1832, PAN:AYOPR3604D.

HEREINAFTER called the **"DONOR"** which expression, term shall mean and include all his heirs, legal representatives, administrators, executors, and assignees etc., of FIRST PART.

**IN FAVOUR OF**

**SMT. BHERI SHIVALEELA, W/O. SRI. BHERI RAJU,** aged about 37 years, Occupation: Housewife, R/o. H.No.18-62/120, Venkateshwara Nagar Colony, Gandhamguda Village, Bandlaguda Jagir Municipal Corporation, Gandipet Mandal, R.R.Dist, T.G-500091, PAN: PWSPS7364N, Cell No.9177542645.

HEREINAFTER called the **"DONEE"** which expression, terms shall mean and include all her heirs, legal representatives, administrators, executors, and assignees etc., of SECOND PART.

Contd..2..

## హార్స్ పోటీల్లో స్వర్ణం గెలుచుకున్న క్రితి రెడ్డి...



**శంకర్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 24).....** మొయినాబాద్‌లో జరిగిన హైదరాబాద్ పోలో అండ్ రైడింగ్ క్లబ్ (హెచ్‌ఆర్‌పిసి)లో జరుగుతున్న ప్రతిష్టాత్మకమైన రాష్ట్రస్థాయి ఈక్వెస్ట్రియన్ పోటీలలో శంకర్పల్లి మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి కూతురు క్రితి రెడ్డి అండర్ 10 విభాగంలో స్వర్ణం సాధించింది. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పోటీపడిన మొదటి ఈవెంట్లోనే తమ కూతురు స్వర్ణం సాధించడం సంతోషం గా ఉందని అన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. పిల్లలను తమ తల్లిదండ్రులు చిన్నప్పటినుండే వారికి నచ్చిన క్రీడలలో ప్రోత్సాహం అందిస్తే భవిష్యత్తులో వారు ఎన్నో అద్భుతాలు సాధిస్తారని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు చదువుతోపాటు క్రీడలలో కూడా వారికి ప్రోత్సాహం అందించాలని తెలిపారు.

## శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి నూతన ఆలయ శిఖర, విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( అక్టోబర్ 24) :
తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి కమ్మగూడ శ్రీ రంగాపురం కాలనీలోని శ్రీ గ్రామ సంరక్షణ ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి ఆలయ శిఖర, నూతన అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవం కార్యక్రమానికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆలయాన్ని సందర్శించారు.అనంతరం వేద పండితుల ఆశీస్సులు తీసుకుని, ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి తనవంతు సాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని,ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్, మాజీ కౌన్సిలర్ కాకుమాను సునీల్,బొక్క వంశీధర్ రెడ్డి, చెన్నా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోళ్లకు రెడీ

మొదటిపేజీ తరువాయి...

రంగారెడ్డి జిల్లాలో ఈ సారి 1,29,088 ఎకరాల విస్తీర్ణంలో పత్తి పంటను సాగు చేశారు. సాగుకు అనుకూలంగా జిల్లాలో 12 పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. గత ఏడాది జిల్లాలో లక్ష పది వేల మెట్రిక్ టన్నుల పత్తిని సేకరించారు. ఈ సారి పత్తి సాగుకు అనుగుణంగా 348 మెట్రిక్ టన్నులు సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. సీసీఐ ద్వారా ఏర్పాటు చేసిన కొన గోలు కేంద్రాల్లోనే పత్తి పంటను అమ్ముకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

**నాణ్యత ప్రమాణాలు ఉంటేనే మద్దతు దర..**

పత్తి పంటకు మద్దతు ధర పొందాలంటే.. నాణ్యత ప్రమాణాలను పాటించాలనే నిబంధన రైతుల్లో ఆందోళనకు గురిచేస్తుంది. పత్తికి కనీస మద్దతు ధర కింటాల్‌కు రూ.8110 కల్పిస్తున్నారు. పత్తిలో తేమ 8 శాతం లోపు ఉన్నంటే రూ.8,110 చెల్లిస్తారు. తేమ శాతం పెరిగితే మద్దతు దర తగ్గుతూ వస్తుంది. తేమ శాతం 9 ఉన్నట్లయితే కనీస మద్దతు ధర ఒక శాతం తుగ్గుతుంది. తేమ శాతం 10 ఉంటే కనీస మద్దతు దర 2 శాతం తగ్గుతుంది... అంటే క్వింటాల్ పత్తికి రూ.7947.80 చెల్లిస్తారు. తేమ శాతం 11 ఉంటే కనీస మద్దతు ధర 3 శాతం తగ్గుతుంది.. అంటే రూ.7866.77 చెల్లిస్తారు. అలాగే తేమ శాతం 12 ఉంటే కనీస మద్దతు ధర 3 శాతం తగ్గుతుంది. రూ.7785.60 చెల్లిస్తారు. ఒక వేళ పత్తిలో 12 శాతం కంటే ఎక్కువ ఉంటే సీసీఐ పత్తిని కొనుగోలు చేయదు.

**పత్తిని అమ్ముకునేందుకు స్లాట్ బుకింగ్ తప్పనిసరి**

సీసీఐ ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాల్లో పత్తిని అమ్ముకోవాలంటే.. తప్పనిసరిగా స్లాట్ బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుందని అధికారులు చెబుతున్నారు. రైతులు తమ పోన్‌లో ప్లే స్టోర్‌లోకి వెళ్లి ఈ యాప్‌ను డౌన్ లోడ్ చేసుకోవాలని సూచిస్తున్నారు. కొనుగోలు కేంద్రాల్లో పత్తిని అమ్మిన తర్వాత డబ్బులు బ్యాంకు ఖాతాలో జమ చేయనున్నట్లు మార్కెటింగ్‌శాఖ అధికారులు తెలిపారు.

**పత్తి కొనుగోలు కేంద్రాలివే..**

జిల్లాలోని ఫరూక్‌నగర్ మంగడలం, చిలకమర్రి గ్రామంలోని రాఘవేంద్ర కాటన్ కార్పొరేషన్, అలాగే దోడియా ఆగ్రో ఇండస్ట్రీస్, అదే మండలంలోని సోలిపూర్ గ్రామంలో గౌరవ్ ఇండస్ట్రీస్‌లో కేంద్రాలను ఏర్పాటు చేశారు. నందిగామ ఒడలం తిరుమల ట్రేడింగ్ కంపెనీ, అలాగే హరిహర జిన్నింగ్ అండ్ ప్రెస్సింగ్ ప్రైవేట్ లిమిటెడ్, తుల్జా భవాని కాటేక్స్‌లో కేంద్రాలను సిద్ధం చేశారు. షాద్‌నగర్ మండలంలోని ఎలికట్ట గ్రామంలోని శ్యాం కాటేక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌లో కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కొందుర్గు మండలం వనంపల్లిలోని శ్రీనివాస కాటన్ ఇండస్ట్రీస్, అలాగే సూపర్ కాటన్ జిన్నింగ్ అండ్ ప్రెస్సింగ్‌లో ఏర్పాటు చేశారు. ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లిలోని ఎన్టీటి కాటన్ ఇండస్ట్రీస్, కిసాన్‌జిల్లింగ్ అండ్ ప్రెస్సింగ్ ఇండస్ట్రీస్, అలాగే పోలేపల్లిలోని శ్రీ అభిషేక్ కాటన్ మిల్లుతో పాటు తలకొండపల్లి గ్రామంలోని శ్రీనివాస మరుగన్ ఇండస్ట్రీస్‌లో పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు.

**వివరాల కోసం ఇలా..**

వివరాలకు 8897281111 ఫోన్ నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచిస్తున్నారు. ఈ నెంబర్‌కు ఫోన్ చేసి పత్తి అమ్మకాల వివారలు, తక్‌పట్టి, రైతులకు చెల్లింపు వంటి వివరాలను తెలుసుకోవచ్చు. రైతుల సౌకర్యం కోసం పత్తి కొనుగోలు సంబంధిత సేవల కోసం 18005995779 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయవచ్చు.

**వర్షాలతో దెబ్బతిన్న పంట**

జిల్లాలో ఈ సారి అతి భారి వర్షాలు కురువడంతో పత్తి పంట దెబ్బతింది. పత్తి చేనులో రోజుల తరబడి నీరు నిలవడంతో పత్తి పాడైపోంది. పంట దిగుబడిపై ప్రభావం చూపుతుంది. గత ఏడాది సగటున ఎకరాకు 10-12 క్వింటాళ్ల పత్తి వస్తే ఈ సారి 8 క్వింటాళ్లు వస్తే గగనమేనని రైతులు పేర్కొంటున్నారు.

**కొనుగోళ్లు ప్రారంభించాం**
**మహమ్మద్ రియాజ్,**
**జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి**



జిల్లాలో 12 పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. ఇప్పటికే షాద్‌నగర్‌లో కేంద్రాలను రైతులకు అందుబాటులోకి తీసుకు రావడం జిరిగింది. దళారులకు పంటను విక్రయించి, నష్టపోవద్దు, సీసీఐ కేంద్రాల్లో నాణ్యతా ప్రమాణలకు లోబడి ఉంటే మద్దతు దర ఇస్తారు. పొలం, ఇంటి వవద్దే పంటను ఆరబెట్టుకుని తీసుకురావాలి.

## మత్స్యకారుల కుటుంబాలు

# ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

మొదటిపేజీ తరువాయి... ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ... ముదిరాజు కుటుంబాలు కులవృత్తిని ఆధారంగా చెరువుల్లో చేపలను పట్టుకొని తమ కుటుంబాలను పోషించుకుంటారన్నారని, మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలనే తపనతో ప్రభుత్వం ఉచితంగా పెద్ద ఎత్తున రిజర్వాయర్లు, ప్రాజెక్టులు, చెరువులలో చేప పిల్లలను వదలడం జరుగుతుందని ఆయన అన్నారు. గత ప్రభుత్వాలు మత్స్యకారులను సరిగ్గా పట్టించుకోలేదని చెరువుల్లో ఎన్ని చేపలను వదిలారో కూడా లెక్కలు లేవని ఆయన అన్నారు. జిల్లాలో ఒక కోటి 29 లక్షల చేప పిల్లలను వదిలేందుకు ప్రభుత్వం నుంచి అనుమతులు రావడం జరిగిందని, దీనికి కోటి 7 లక్షల రూపాయలను వెచ్చించడం జరుగుతుందని ఆయన అన్నారు. రాష్ట్రంలోని 5 లక్షల మత్స్య కారుల కుటుంబాలకు జీవనోపాధి కలిగే విధంగా 123 కోట్ల నిధులను మంజూరు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. మత్స్యకారులు ఏదైనా ప్రమాదాలకు గురి అయినట్లయితే కోటి 40 లక్షల ఉచిత బీమాకు గాను ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. మత్స్యకారుల సంఘాల్లో సభ్యత్వ సమస్య ప్రధానంగా ఉందని ఈ సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి అన్నారు. తాండూరు నియోజకవర్గం లో ఎమ్మెల్యే సహకారంతో మత్స్యకారుల భవనాన్ని నిర్మాణం చేపట్టడం సంతోషదాయకమని ఇందుకు ఎమ్మెల్యే కు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా 120 కోట్ల నిధులను వెచ్చించి ముదిరాజుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పార్టీలకు అతీతంగా ప్రజా సంక్షేమ పథకాల్లో లబ్ధి పొందే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే బాధ్యతను తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కోట్ పల్లి ప్రాజెక్టులో ఎన్నడూ లేని విధంగా పది లక్షలకు పైగా చేప పిల్లలను వదలడంతో మత్స్యకారులకు ఆదయపరంగా లబ్ధి చేకూర్చే విధంగా ఉంటుందని ఆయన అన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**- 4 నెలలుగా డబ్బులు ఇవ్వకుండా ఏడి సతాయిస్తుంది**

**- మంత్రి దృష్టికి తీసుకువెళ్లిన మత్స్యశాఖ అధ్యక్షులు ఆనంద్**

కోటపల్లి ప్రాజెక్టులో చేపలు పట్టి అమ్మినటువంటి డబ్బులు రూ.8 లక్షలు చెరువు పైన పనిచేస్తున్న వారికి జీతాలు చెల్లించి మిగిలినవి మత్స్యకారుల సంఘం సభ్యులకు ఇవ్వాల్సి ఉంటుంది. ఆ ఎనిమిది లక్షల రూపాయలను నాలుగు నెలలుగా ఏడి వెంకన్న ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నాడని శుక్రవారం కోటపల్లి ప్రాజెక్టులు చేపలు వదిలేందుకు వచ్చిన మంత్రి వాకిటి శ్రీహరి దృష్టికి కోటపల్లి మత్స్యశాఖ అధ్యక్షులు రావిరాల ఆనంద్ తీసుకెళ్లారు. అందుకు స్పందించిన మంత్రి వెంటనే ఏడిని పిలిచి వారికి వచ్చేటటువంటి ఎనిమిది లక్షల రూపాయలను వెంటనే సెటిల్ చేయాలని ఏడికి మంత్రి సూచించారు.

ఈ కార్యక్రమంలో మత్స శాఖ కార్పోషన్ చైర్మన్ మట్టి సాయి కుమార్, మురిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బి.జ్ఞానేశ్వర్,ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత, స్పోర్ట్స్ చైర్మన్ శివా రెడ్డి, కోటపల్లి పార్టీ అధ్యక్షులు నర్సింగ్ నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య, మత్స్యశాఖ అధ్యక్షులు ఆనంద్, మత్స్య శాఖ మాజీ అధ్యక్షులు బందయ్య, కోటపల్లి మాజీ ఉప సర్పంచ్ సంగయ్య స్వామి, జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, మత్స్య శాఖ అదనపు సంచాలకులు శ్రీనివాస్, ఏడి వెంకన్న, ఆర్డిఓ వాసుచంద్ర, జిల్లా పశుసంవర్ధక అధికారి సదానందం, బీసీ సంక్షేమ అధికారి మాధవరెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో డానియల్, ముదిరాజ్ సంఘం జిల్లా ఇంచార్జ్ శ్రీధర్ బాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# క్యాన్సర్‌తో జవాన్ మృతి...

### నవాబ్ పేట్ మండలం
### వట్టిమీనేపల్లిలో విషాద ఛాయలు..

**నవాబ్ పేట్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 24):** దేశానికి సేవ చేయాలన్న సంకల్పంతో ఆర్మీలో చేరి ఓ జవాన్ అనారోగ్యంతో ప్రాణాలు విడిచిన ఘటన ఢిల్లీలో రాష్ట్రంలో చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే.. వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం లోని వట్టిమీనేపల్లి గ్రామానికి చెందిన మోముల వెంకట్ రాంరెడ్డి (26) ఢిల్లీ ప్రాంతంలో సైనిక భద్రత దళాల్లో విధులు నిర్వర్తిస్తున్నాడు.కాగా గత కొంత కాలంగా వెంకట్ రాంరెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్నాడు.దీంతో అధికారులు స్థానికంగా ఉన్న సైనిక ఆసుపత్రిలో చికిత్స చేయించారు.శుక్రవారం ఉదయం సుమారు 9 గంటల సమయం లో మీ కుమారుడు మృతి చెందాడని ఆర్మీ అధికారులు ఫోన్ చేసి తెలిపారని కుటుంబ సభ్యులు చెప్పారు.వెంకట్ రాంరెడ్డి మృతదేహాన్ని సైనిక లాంఛనాల ప్రకారం ప్రత్యేక హెలికాప్టర్ ఇవాళ బేగంపేటకు తీసుకురానున్నట్లుగా తెలుస్తోంది.

**వట్టిమీనేపల్లిలో విషాద ఛాయలు..**

గ్రామానికి చెందిన మోముల వెంకట్ రాంరెడ్డి ఆర్మీలో పనిచేస్తూ మృతి చెందడం పట్ల గ్రామంలో ఒక్కసారిగా విషాద ఛాయలు అలముకున్నాయి. విషయం తెలుసుకున్న గ్రామస్తులు పెద్ద ఎత్తున మృత్యుడి ఇంటి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చుతున్నారు.దేశ భద్రత కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా బాధ్యతలు నిర్వహించిన



వెంకట్ రాంరెడ్డి తమ గ్రామానికి ఎంతో గర్వ కారణమని గ్రామస్థులు పేర్కొన్నారు.కుమారుడు వెంకట్ రాంరెడ్డి అకాల మృతితో తల్లి సావిత్రి గుండెలు అవిసేలా రోదిస్తుండటం అక్కడున్న వారిని కంటతడి పెట్టిస్తోంది.






### భవానీ నగర్ కాలనీలో అక్రమంగా నిర్మించిన

# ప్రహారి గోడ కూల్చివేత



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 24) : పోచారం మున్సిపాలిటీ పరిధి ప్రతాప్ సింగారంలో ప్లాట్లు ఆక్రమించి నిర్మించిన ప్రహారి గోడను మున్సిపాలిటీ అధికారులు, హైడ్రా అధికారుల ఆధ్వర్యంలో శుక్రవారం కూల్చివేతలు చేశారు. ప్రతాప్ సింగారం పరిధిలోని సర్వే నంబర్ 315,316,317, భవానీ నగర్ (బుచ్చిరెడ్డి లే అవుట్) లో మధుసుధన్ రెడ్డి అనే వ్యక్తి 88 ప్లాట్లు ఆక్రమించి 6.14 ఎకరాల చుట్టు ప్రహారి గోడ నిర్మించడంతో ప్లాట్ల యజమానుల పిర్యాదుల మేరకు హైడ్రా అధికారులతో కలసి కూల్చివేయడం జరిగిందని కమిషనర్ నిత్యానంద్ తెలిపారు.

### తహశీల్దార్ యాదగిరి రెడ్డికి

# ఘన సత్కారం, శుభాకాంక్షలు

**● శాలువాతో సత్కరించిన పిఏసీఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ బుచ్చి రెడ్డి**

కీసర, మేజర్ న్యూస్ (అక్టోబర్, 24):ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కీసర మండల తహశీల్దార్ యాదగిరి రెడ్డిని శుక్రవారం రోజు కీసర మండల పిఏసీఎస్ చైర్మన్ రామిడి ప్రభాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ పన్నాల బుచ్చి రెడ్డి కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు తహశీల్దార్ కు శుభాకాంక్షలు తెలుపుతూ, మండల రైతుల సమస్యల పరిష్కారంలో చురుకైన చర్యలు తీసుకోవాలని సూచించారు.తహశీల్దార్ యాదగిరి రెడ్డి మాట్లాడుతూ,.. రైతుల సంక్షేమం, సహకార సంఘాల అభివృద్ధి కోసం తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పిఏసీఎస్ డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



### షాపింగ్ మాల్స్ చెత్తతో

# మేడ్చల్ వీధులు మురికిగా..!

**తాగునీటి కాలువల్లో వ్యర్థాలు పారబోతపై ప్రజల ఆగ్రహం**

**మేడ్చల్, మేజర్ న్యూస్ (అక్టోబర్, 24):** మేడ్చల్ పట్టణంలోని పలు షాపింగ్ మాల్స్ తమ మాల్స్‌లోని వ్యర్థాలను రహదారుల పక్కన, చెరువులు, కుంటల వద్ద తాగునీటి కాలువల్లో పారబోస్తున్నాయి. ఫలితంగా పట్టణ పరిసరాలు చెత్త మాలిన్యంతో నిండిపోతూ దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. షాపింగ్ మాల్స్ వాహనాలు రాత్రి సమయాల్లో చెత్తను తీసుకువచ్చి జనసంచారం లేని ప్రదేశాల్లో పడేస్తున్నాయని. ముఖ్యంగా ఎక్స్పైరీ అయిపోయిన ఆహార పదార్థాలు, ప్లాస్టిక్ కవర్లు, పాడైన వ్యర్థాలు నిర్లక్ష్యంగా పారబోతున్నాయని చెప్పారు. ఈ కారణంగా ఆ మార్గాల్లో వాహనదారులు ప్రయాణించడానికే ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రజలు పేర్కొంటూ,“ఈ చెత్త వల్ల మురికివాతావరణం ఏర్పడి ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. అధికారులు తక్షణమే చర్యలు తీసుకుని మాల్స్‌పై కఠిన చర్యలు చేపట్టాలి” అని విజ్ఞప్తి చేశారు. స్థానికులు సంబంధిత ఆర్‌అండ్‌బీ, మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి పర్యవేక్షణ చేపట్టాలని, ఎక్కడపడితే అక్కడ చెత్త వేస్తున్న షాపింగ్ మాల్స్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- కొత్తపేటలో వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

**కేశంపేట, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 24):** రైతులు తాము పండించిన పంటలను దళారులకు అమ్మి మోసపోవద్దని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కేశంపేట మండలం కొత్తపేట పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. రైతులు పండించిన పంటలను ప్రభుత్వం కొనుగోలు చేసి సరైన గిట్టుబాటు ధర కల్పిస్తుందని తెలిపారు. రైతుల పంటలకు ఎక్కువ ధర చెల్లిస్తామని దళారులు తూకాల్లో మోసాలకు పాల్పడతారని, అసలు తీసుకున్న ధాన్యానికి ఇవ్వాల్సిన డబ్బులకు కూడా గ్యారంటి ఉండదన్నారు. ప్రతి రైతు తమ పంటలను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకుని లబ్దిని పొందాలని సూచించారు. రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు.



కొత్తపేటలో వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, పీఏసీఎస్ అధ్యక్షుడు జగదీశ్వర్‌గౌడ్ తదితరులు

ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్‌చైర్మెన్ బాబర్‌ఖాన్, పీఏసీఎస్ చైర్మెన్ జగదీశ్వర్‌గౌడ్, ఏఎంసీ డైరెక్టర్లు భాస్కర్‌గౌడ్, కరుణాకర్, మాజీ జడ్పిటిసి విశాలశ్రావణ్‌రెడ్డి, ఎంపిడిఓ రవిచంద్రకుమార్‌రెడ్డి, ఏఓ శిరిష, ఎంపిఓ కిష్టయ్య, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గూడ వీరేషం, మహిళా అధ్యక్షురాలు రాణి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగదీశ్వర్, అనసూయమ్మ, నాయకులు శ్రీధర్‌రెడ్డి, గిరియాదవ్, పర్వతాలు, రాములు, కరుణాకర్‌రెడ్డి, ప్రకాష్‌గౌడ్, సురేష్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం

**చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 24):** రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బి.శంకర్ అన్నారు. చేవెళ్ల పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గత మూడు సంవత్సరాల నుండి రాష్ట్రవ్యాప్తంగా 8వేల కోట్లపై చిలుకు స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ప్రైవేట్ కళాశాలలో చదివే విద్యార్థులు సర్టిఫికెట్స్ తీసుకుందామంటే అక్కడ యజమాన్యాలు స్కాలర్‌షిప్, ఫీజురియంబర్స్ మెంట్ ప్రభుత్వం ఇంకా విడుదల చేయలేదని విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారన్నారు. గత నెల రోజుల క్రితం రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు, పీజీ కళాశాలలు, ఇంజనీరింగ్ కళాశాలు రాష్ట్రంలో బంద్‌కు పిలుపునిస్తే రాష్ట్ర ప్రభుత్వం వారితో చర్చలు జరిపి రూ.1200కోట్లు రెండు దఫాలుగా విడుదల చేస్తామని చెప్పి ఒక్క రూపాయి కూడా విడుదల చేయకుండా మోసం చేసిందన్నారు. ఈరాష్ట్రంలో ఉన్నటువంటి విద్యార్థులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తూ వారి యొక్క జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యారంగ సమస్యలను పరిష్కరించి పెండింగ్‌లో ఉన్నటువంటి స్కాలర్‌షిప్‌ను, ఫీజు రియంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలన్నారు. లేదంటే రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న ఉద్యమాలు నిర్వహిస్తామన్ని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా ఇర్ఫాన్, కార్యదర్శిగా మాల చందు, ఉపాధ్యక్షులుగా మణికంఠ, ఎండీ ఇర్ఫాన్, రాము, రిజ్వాన్, సహాయ కార్యదర్శి కె.పవన్‌కుమార్, ఎం.పవన్‌కుమార్, ఎండీ అల్తాఫ్, బేగారి నవీన్‌లు ఎన్నికయ్యారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షకార్యదర్శులు ఎర్రవల్లి శ్రీనివాస్, బేగరి అరుణ్‌కుమార్, సహాయ కార్యదర్శి చరణ్‌గౌడ్, ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల కమిటీ సభ్యులు శశిచరణ్, అభిషేక్, దనుష్, విష్ణు, కైఫ్, అనిరుద్, విశాల్, విద్యార్థులు తదితరులు ఉన్నారు.




# డ్రోన్ల వినియోగంతో రైతులకు ప్రయోజనం

- కేవికే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ చంద్రకాంత్
- మండల వ్యవసాయ అధికారి జి. వెంకటేష్
- చిత్తాపూర్ గ్రామంలో డ్రోన్ వినియోగంపై రైతులకు అవగాహన

మంచాల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 24) : పురుగు మందు పిచికారీకి డ్రోన్‌లు వినియోగించడం వల్ల రైతులకు ప్రయోజనం కలుగుతుందని కేవికే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ చంద్రకాంత్ అన్నారు. శుక్రవారం మండలంలోని చిత్తాపూర్ గ్రామంలో డ్రోన్‌ల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మందు పిచికారీకి డ్రోన్‌ల వినియోగం ద్వారా ఎకరాకు 10నుంచి 15 నిమిషాల వ్యవధిలో పంట అంతటికీ ఒకే విధంగా పిచికారీ చేయవచ్చునని తెలిపారు. ఖర్చు, సమయం ఆదా అవుతుందన్నారు. పురుగు మందు వినియోగాన్ని 30 శాతం వరకు తగ్గించవచ్చని అన్నారు. మండల వ్యవసాయ అధికారి జి. వెంకటేష్ మాట్లాడుతూ... రైతులు ఇలాంటి అధునాతన టెక్నాలజీ శిక్షణ కార్యక్రమాలను ఉపయోగించుకొని నైపుణ్యాలను పెంచుకొని పెట్టుబడి ఖర్చు తగ్గించుకోచ్చని అన్నారు. నాణ్యమైన పంట దిగుబడిని పొందవచ్చని అన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ ప్రసాద్, సుధీర్, గోపాలకృష్ణా రెడ్డి, విజయ్‌కుమార్, ఏఈవో సాయి సిరి, రైతులు అన్నపూర్ణ, సుధాకర్, శ్రీను, అశోక్ రెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు.



డ్రోన్ వినియోగంపై రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

## మత్తు జీవితాన్ని చిత్తు చేస్తుంది

- సీఐ కె.సీతారం
- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డ్రగ్స్‌పై విద్యార్థులకు అవగాన కార్యక్రమం



**కందుకూరు,మేజర్‌న్యూస్ ( అక్టోబర్ 24):** డ్రగ్స్, మత్తు పదార్థాలతో జీవితం నాశనం అవుతుందని సీఐ కె.సీతారాం సూచించారు.శుక్రవారం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డ్రగ్స్ వినియోగంపై అవగాహన కార్యక్రమంలో నిర్వహించారు. డ్రగ్స్, గంజాయి వంటి మత్తుపదార్థాల వినియోగంతో కలిగే దుష్ప్రభావాలను సీఐ వివరిస్తూ..మత్తు పదార్థాలతో మనం ఏమి చేస్తున్నామో తెలియని స్థితి ఏర్పడుతుందని, విద్యార్థులు ఇటు వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి తమ భవిష్యత్తును సురక్షితంగా ఉంచుకోవాలని సూచించారు. విద్యార్థి దశలోనే మంచి క్రమశిక్షణ, అలవాట్లతో జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవచ్చన్నారు. భాగా చదువుకుని తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సీఐ తెలిపారు.ప్రతి ఒక్కరు డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## చెర్కుపల్లిలో స్వంత డబ్బుతో బోరు వేయించిన దాత బోయ శంకర్



**కొందుర్గు, మేజర్‌న్యూస్(అక్టోబర్ 24):** కొందుర్గు మండల కేంద్రానికి చెందిన బిజేపి జిల్లా కార్యవర్గ సభ్యులు బోయ శంకర్ తన స్వంత డబ్బులతో మండల పరిధిలోని చెర్కుపల్లి గ్రామస్తుల దాహర్తిని తీర్చేందుకు గాను బోరు వేయించి, శుక్రవారం మోటరును ప్రారంభించారు. గతంలో గ్రామానికి వచ్చిన బోయ శంకర్‌కు తమ గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్య గురించి వివరించామని, వెంటనే స్పందించి బోరు వేయించారని, శుక్రవారం బోరు మోటరు బిగించి, బోరును ప్రారంభించారని గ్రామస్థులు తెలిపారు. బోరును ప్రారంభించడంతో తమ గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్య తీరిందని, ఈ సందర్భంగా బోరు వేయించిన దాత బోయ శంకర్‌ను శాలువా, పూలమాలతో గ్రామస్థులు ఘనంగా సన్మానించి, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం బోయ శంకర్ మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి సమస్య ఉందని చెప్పిన వెంటనే తన వంతు సహకారం చేయాలని భావించి, బోరు వేయించి, మోటరు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పలువురు నాయకులు బోయ శంకర్‌ను అభినందించారు. కార్యక్రమంలో బిజేపి మండలాధ్యక్షుడు సి లక్ష్మీకాంతరెడ్డి, నాయకులు కొమరబండ శ్రీశైలం, చెన్నయ్య, యాదయ్య, జిబి శేఖర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను త్వరగా నిర్మాణం చేసుకోవాలి



**కొందుర్గు, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 24):** ఇందిరమ్మ ఇండ్లను లబ్దిదారులు త్వరగా నిర్మాణం చేసుకోవాలని కొందుర్గు మండల కేంద్రం పంచాయితీ కార్యదర్శి సురేఖ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇంటి లబ్దిదారురాలు ఐలపురం శిరీష ఇంటి స్లాబ్ నిర్మాణం పనులను పంచాయితీ కార్యదర్శి సురేఖ ప్రారంభించారు. ఈ సందర్భంగా పంచాయితీ కార్యదర్శి సురేఖ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటి లబ్దిదారులకు వెంట వెంటనే బిల్లులు సకాలంలో వారి బ్యాంకు ఖాతాల్లో జమ అవుతున్నాయని, అందువల్ల మండల కేంద్రంలో వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న మిగితా ఇందిరమ్మ ఇంటి లబ్దిదారులు కూడా తమ ఇండ్లను త్వరగా పూర్తి చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో శిరీష, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కందుకంల రాములు గౌడ్, ఇందిరమ్మ కమిటి సభ్యురాలు ఈరాపురం అనిత తదితరులు పాల్గొన్నారు.

# పత్తి దళారులు వస్తున్నారు జాగ్రత...

**● తేమ పేరుతో నిలుపు దోపిడి ● అధిక ధర పేరుతో తూకంలో మోసం ● జాడలేని తునికల అధికారులు ● పాత తుకాలతోనే పత్తి కొనుగోలు**

**పెద్దేముల్, మేజర్ న్యూస్ (ఆక్టోబర్ 24):**

ప్రభుత్వం సీసీఐ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేయకముందే గ్రామాలల్లో పత్తి దళారులు రెచ్చిపోతున్నారు. ప్రారంభం దశలో తునికల అధికారులు ఎవరు పట్టించుకోరంటు రైతులను తుకాల పేరుతో మోసం చేస్తున్నారు. పంట చేతికి రాకముందే రైతన్నలను గాళం వేస్తున్నారు. నయానో ... భయానో ఇస్తూ అడ్వాన్స్ కల్పిస్తామంటు రైతులను భరోసా కల్పిస్తున్నారు. నేటికి పలు గ్రామాలల్లో ఎలక్ట్రానికల్ కాంటల జాడలేదు. ఈ విషయాన్ని తునికల అధికారులకు పిర్యాదులు చేసిన పట్టించుకోవడం లేదన్న ఆరోపనలు వినబడుతున్నాయి.. ప్రతి ఏటా దళారులు తునికల అధికారుల చేతులు తడుపుతు ఆడిందే ఆట ... పాడిందే పాట అన్న చందంగా తుకాలల్లో రైతులను పట్ట పగలు ముంచేస్తున్నారు. పత్రికల వచ్చిన సమయంలో దాడులు చేశామంటు నామ మాత్రంగా జరిమానాలు వేసి చేతులు దులువుకుంటున్నారన్న ఆరోపనలు వినబడుతున్నాయి. అయిన దళారుల్లో మాత్రం తీరు మారడం లేదు. ప్రతి ఏటా ఎలక్ట్రానికల్ కాంటల పేరుతో అమాయక రైతులను నట్టెట ముంచుతున్నారు. ప్రభుత్వంకు చెల్లించాల్సిన చెస్ డబ్బులు కూడ ఎగనాయం పెడుతున్నట్లు తెలస్తుంది.

పెద్దేముల్ మండలంలోని సుమారు 30 రెవెన్యూ గ్రామాలల్లో రైతులు గత ఏడాది కంటే ఈ ఏడాది పత్తి పంట సాగును అధికంగా చేశారు. కురిసిన భారీ వర్షాలకు వందల ఎకరాలల్లో పంటలు పాడయ్యాయి. దానికి తోడు దిగుబడి ఘన నీయంగా తగ్గింది. సాదారణ దిగుబడి ఎకరాకు 10 నుండి 18 క్వింటాళ్లు రాగ ఈ ఏడాది ఎకరాకు మూడు నుండి నాలుగు క్వింటాళ్లు దాటడం లేదని పలు గ్రామాల రైతులు అంటున్నారు. పెట్టుబడులు మాత్రం రెండింతలు పెరిగాయని చెబుతున్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది పెట్టుబడులు అధికం. కనీసం పెట్టిన పెట్టుబడులు వస్తే పుణ్యం అని వాపోతున్నారు. ఎకరానికి సుమారు 30 వేల నుండి రూ.35వేల వరకు పెట్టుబడులు పెట్టారు. ఎన్నో ఆశలతో రైతన్నలు పలు రకాల పంటలు సాగుచేశారు. దిగుబడి వస్తే నాలుగు పైసలు చేతిల్లో ఉంటాయి, కుటుంబాన్ని మంచిగ చుసుకోవాలని రైతన్నలు ఎంతో భావించారు. చివరకు వరుణ దేవుడు నట్టెట ముంచేశాడు. దానికి తోడు ఉన్న పత్తి కైన ప్రభుత్వ మద్దతు ధరకు విక్రయాలు చేయాలన్న సమయానికి ప్రభుత్వం సీసీఐ కోనుగోలు కేంద్రాలు ప్రారంభం కాక దళారులను తప్పడం లేదని అంటున్నారు. ప్రతి ఏటా తుకాల్లో జరుగుతున్న మోసాలకు రైతులు బహిరం గంగా పట్టుకున్న సంబందిత అధికారులు సహకరించడం లేదన్న ఆరోపనలు వినబడుతున్నాయి. ప్రభుత్వం పత్తి పంటకు మద్దతు ధర పెంచడంతో గ్రామాల ల్లో దళారులు పుట్టుకోస్తున్నారు. గ్రామాలల్లో దళారులను గుర్తించిన ఎవరు సహకరించడం లేదని పలు గ్రామాల రైతులు అంటున్నారు. దింతో మరి కొంత మంది దళారులు ఇతర ప్రాంతాలకు వెళ్లి పత్తి విక్రయాలు చేస్తున్నారు.గత ఏడాది వెళ్లిన గ్రామాలకు మళ్లీ వెళ్లకుండా కొత్త ప్రాంతాలను ఎంచుకుంటున్నా రు. గత రెండేళ్ల నుండి నాగులపల్లి, రుద్రారం, పెద్దేముల్, మంబాపూర్‌తో పాటు పలు గ్రామాలల్లో రైతులకు తుకాలల్లో జరుగుతున్న మోసాలను బహిరంగంగా పట్టుకున్న సంబందిత అధికారులకు తెలసిన పట్టించుకోవడం లేదని తెలస్తుంది.పత్తి కొనుగోలు ప్రారంభం సమయంలో తునికల అధికారులు ఎవరు రారని దళారులు ఇష్టం వచ్చిన తుకాలను పెట్టి రైతులను పట్ట పగలు మోసాలు చేస్తున్నారు.క్వింటాళ్లుకు సుమారు 8నుండి 10 కిలోల వరకు మోసం


పెద్దేముల్ మండలంలో పాత తుకాలతో పత్తి కొనుగోలు చేస్తున్న దళారులు (ఫైల్ ఫోటో)

జరుగుతుందని పలు గ్రామాల రైతులు అంటున్నారు.మరి కొంత మంది దళారులు మందుల పేరుతో దోచుకుంటున్నారు.

**నీవే మాకు దేవుడవు ...**

పత్తి దళారులు తుకాలు చేసే వారికి రోజుకు రూ.2000వేల వరకు కూలి డబ్బులు చెల్లిస్తు, నీవే మాకు దేవుడవంటు సకల మార్యాదలు చేస్తున్నారు. అవస రం అయితే వారికి అడ్వాన్స్ చెల్లిస్తు, ప్రత్యేక అవసరాలను ఏర్పాటు చేస్తున్నారు. నీ పైనే మా వ్యాపారం ఉందని, నీవే మాకు రక్ష అంటు మాయమా టలు చెబుతు రైతులను నట్టెట ముంచేల ప్రయత్నాలు చేయిస్తారు.తెలసిన రైతులకు మీ ఇంట్లో తునికలు ఉంటే దానితో చేసుకోవచ్చని మోసగిస్తారు. అమాయక ప్రజల వద్ద నట్టెట దోచుకుంటున్నారు.తునికల అవకతవకల్లో పట్టుకుంటే వహణాలను వదిలి పరారైతున్నారు. తరువాత దళారి గ్రామంలో ఓ పెద్ద మనిషిని పట్టుకోని వారు అడిగిన డబ్బులు ఇచ్చి అక్కడి నుండి తప్పించుకుంటున్నారు.ఇలాంటి సంఘుటనలు పెద్దేముల్ మండలంలో ప్రతి ఏటా జరుగుతున్నాయి.


డీసీఎంల ద్వార పత్తిని తరలిస్తున్న దళారులు (ఫైల్ ఫోటో)

# అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలి

**● జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ● ఎస్పీ ఆఫీసులో అధికారులకు, సిబ్బందికి వ్యాసరచన పోటీలు**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 24):** అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి తెలిపారు. వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అమర వీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బందికి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...., దేశ రక్షణ, ప్రజల భద్రత కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టిన అమర వీరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. విధి నిర్వహణలో దేశం కోసం, రాష్ట్రం కోసం అమరులైన పోలీసుల స్ఫూర్తిని, వారి ధైర్య సాహసాలను ఎప్పటికీ మర్చిపోకూడదని తెలిపారు. ఈ వ్యాసరచన పోటీల నిర్వహణ ముఖ్య ఉద్దేశం, ప్రస్తుత పోలీస్ సిబ్బందిలో అమరవీరుల త్యాగనిరతి, దేశభక్తిని మరింతగా పెంపొందించడమే అని పేర్కొన్నారు. పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న అధికారులు, సిబ్బందిని అభినందించారు. వారి సేవలకు గుర్తింపుగా ఇలాంటి కార్యక్రమాలు కొన సాగుతాయని తెలిపారు. ప్రతి పోలీస్ సిబ్బంది నిబద్ధతతో, అంకితభావంతో పనిచేయాలని, అమర వీరులు చూపిన బాటలో నడవాలని ఆయన తెలిపా రు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి జానయ్య, పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 6న తనిఖీల్లో పట్టుబడిన రేషన్ బియ్యం వేలం పాట...

**జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి సుదర్శనం**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 24):** అక్రమంగా తరలిస్తూ పట్టుబడిన 582.90 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని వేలం పాట నిర్వహిస్తున్నట్లు వికారాబాద్ జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి సుదర్శనం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వికారాబాద్ మండల స్టాక్ పాయిం ట్ పరిధిలో 68.05 క్వింటాళ్ల బియ్యం, పరిగిలో 86.50 క్వింటాళ్ల, తాం డూర్‌లో 261.20 క్వింటాళ్లు, కొడంగల్‌లో 167.15 క్వింటాళ్ల బియ్యం బహిరంగ వేలంలో విక్రయిస్తున్నట్లు చెప్పారు. బహిరంగ వేలం నవంబర్ 6వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. ఆసక్తి గల వారు లక్ష రూపాయల ఇఎండి చెల్లించి బహిరంగ వేలంలో పాల్గొనాలని ఆయన సూచించారు. జిల్లాలో అక్రమంగా పిడిఎస్ బియ్యాన్ని తరలిస్తున్న వారి కేసు నమోదు చేసి స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు.

# పరిగిలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్డెన్ సెర్చ్...

**● 25 బైక్‌లు, ఒక కారు సీజ్.... ● పరిగి డీఎస్పీ శ్రీనివాస్...**


కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్న పరిగి డీఎస్పీ శ్రీనివాస్.


కార్డెన్ సెర్చ్‌లో సీజ్ చేసిన బైక్‌లు.


ప్రజలకు అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ శ్రీనివాస్.

**పరిగి. మేజర్ న్యూస్ (అక్టోబర్ 24):**

పరిగి మున్సిపల్ పట్టణ పరిధిలోనిలో ఎర్రగడ్డ పల్లి, సుల్తాన్ నగర్‌లో పరిగి డీఎస్పీ శ్రీనివాస్ ఆధ్వ ర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్డెన్ సెర్చ్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా పరిగి డీఎస్పీ శ్రీనివాస్ మాట్లాడుతూ.... జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్డెన్ సెర్చ్ నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఇంటింటికి తిరుగుతూ వివరాలు తెలుసుకున్నామని తెలిపారు. పలు కిరణ షాపుల్లో తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం ప్రజలకు సీసీటీవీ కెమెరాలు, ట్రాఫిక్ వాయిలేషన్స్, పోక్సో చట్టం, చైల్డ్ మ్యారేజెస్ అవగాహన కల్పించడం జరిగిందన్నారు. సెర్చ్ లో భాగంగా 25 బైక్‌లు, 1 కార్ సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పరిగి సిఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఐ మోహన్ కృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

# సమాజంలో మంచిని పెంపొందించేవి భక్తిభావాలు

● ఐక్యతా ఫౌండేషన్ ద్వారా రూ. 3లక్షలతో కాన్గుబావితాండ తుల్జాభవానీమాత ఆలయాభివృద్ధి
● విగ్రహప్రతిష్టాపణోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరై పూజలు నిర్వహించిన ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ● ఆలయాభివృద్ధికి తోడ్పాటునిచ్చిన సుంకిరెడ్డిని ఘనంగా సత్కరించిన ఉత్సవ నిర్వాహకులు
● ప్రతి ఒక్కరు భక్తిభావాల పెంపు, ఆలయాల అభివృద్ధికి తోడ్పాటునివ్వాలి : ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి


తుల్జాభవాని మాత పూజల్లో ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

కడ్తాల్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 24): సమాజంలో చెడును నియంత్రించి మంచిని పెంపొందించేవే భక్తిభావాలు, దైవ కార్యక్రమాలని ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, టాస్క్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో దేవాలయాల అభివృద్ధికి, నూతన ఆలయాల నిర్మాణాలకు ఐక్యతా ఫౌండేషన్ ద్వారా తనవంతు తోడ్పాటునిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు కాన్గుబావితాండలో శుక్రవారం నిర్వహించిన తుల్జాభవానీమాత విగ్రహ ప్రతిష్టాపణోత్సవాలకు ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఉత్సవ నిర్వాహకులు, వివిధ గ్రామాలు, తాండాల నాయకులు, భక్తులతో కలిసి అమ్మవారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాభివృద్ధికి తోడ్పాటునిచ్చిన సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డిని ఆలయకమిటి, ఉత్సవ నిర్వాహకులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేవాలయాలు మనలో ఆధ్యాత్మికతను పెంపొందించి, శాంతిని అందించే గొప్ప నిలయాలన్నారు. సమాజంలో శాంతికి దోహదం చేసే భక్తిభావాల పెంపు, ఆలయాల అభివృద్ధికి ప్రతిఒక్కరు సహకారం అందించాలని సుంకిరెడ్డి కోరారు. కాన్గుబావి తాండవాసులు, స్థానిక నాయకుల కోరికమేరకు తాండలో తుల్జాభవానీమాత ఆలయ నిర్మాణానికి మొదటగా లక్ష రూపాయలు, కలరింగ్‌కు 2లక్షల రూపాయలు మొత్తంగా 3లక్షల రూపాయల విరాళాన్ని అందజేసినట్లు సుంకిరెడ్డి వివరించారు. అమ్మవారి ఆలయాభివృద్ధిలో తనను భాగస్వామ్యం చేసినందుకు ఆయన ఆలయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మా తండా తుల్జాభవానీ మాత దేవాలయ నిర్మాణానికి సహకారం అందించాలని అడిగిన వెంటనే స్పందించి ఆలయ అభివృద్ధికి 3లక్షల రూపాయల విరాళం అందించిన ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి కి ఎల్లవేళలా రుణపడి ఉంటామన్నారు. భవిష్యత్‌లో ఆయన చేపట్టే కార్యక్రమాలకు తామంతా తోడుగా నడుస్తామని ఈ సందర్భంగా తాండవాసులు, నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటి ప్రధాన కార్యదర్శి నేనావత్ భిక్య నాయక్, మాజీ ఉపసర్పంచ్ శారదపాండునాయక్, ఆలయ కమిటీ సభ్యులు బిచ్య నాయక్, నర్సింగ్, లక్ష్మణ్, నరేష్, జన్య, రాజు, దేవుల వివిధ గ్రామాలు, తాండాల భక్తులు, నాయకులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి


రాఘవేందర్‌రెడ్డిని సతకరించి జ్ఞాపికను అందజేస్తున్న ఉత్సవ నిర్వాహకులు

# సిసి కెమెరాల నిరంతర నిఘాతో నేర నియంత్రణ సాధ్యం

● కాంగ్రెస్ జిల్లా నాయకులు జవహర్‌లాల్ నాయక్



కడ్తాల్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 24): సిసి కెమెరాల ఏర్పాటువల్ల అసాంఘీక కార్యక్రమాలు, దొంగతనాలు నియంత్రించబడి ప్రతిఒక్కరు ప్రశాంత జీవనం సాగించేందుకు వీలుంటుందని కడ్తాల్ మండలం మైసిగండికి చెందిన కాంగ్రెస్ జిల్లా నాయకులు జవహర్‌లాల్ నాయక్ అన్నారు. రాత్రింబవళ్ళు తేడాలేకుండ ప్రజాశ్రేయస్సుకు పాటుపడే పోలీసుశాఖ చేపట్టే చర్యలకు ప్రతి ఒక్కరు సహకరించి నివాస గృహాలు, వర్తక, వాణిజ్యకేంద్రాలు, కంపెనీల్లో విధిగా సిసి కెమెరాలు ఏర్పాటుచేసుకోవాలని ఆయన కోరారు. కడ్తాల్ పోలీస్‌స్టేషన్‌లో సిసి కెమెరాల ఏర్పాటుకు శుక్రవారం కాంగ్రెస్ జిల్లా నాయకులు జవహర్‌లాల్ నాయక్ తనవంతుగా 14వేల రూపాయల విరాళాన్ని అదేవిధంగా జరావత్ రమేష్‌నాయక్ 10వేల విరాళాన్ని ఎస్.ఐ శివప్రసాద్‌కు అందజేశారు. ఈ సందర్భంగా జవహర్‌లాల్ నాయక్ మాట్లాడుతూ సిసి కెమెరాల ఏర్పాటువల్ల నిరంతర నిఘా ఏర్పడి నేర నియంత్రణ సాధ్యపడుతుందన్నారు. ఈ సందర్భంగా సిసి కెమెరాల ఏర్పాటుకు సహకరించిన జవహర్‌లాల్ నాయక్, రమేష్‌నాయక్‌లకు కడ్తాల్ పోలీసుల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఎస్.ఐ శివప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తులసిరామ్, కానిస్టేబుళ్ళు రాములు, గిరి, రామకోటి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్తులకు అధికారుల విధులకుభంగం కలిగిస్తే

# కఠిన చర్యలు తప్పవు ఎస్సై శ్రీకాంత్



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 24) : మండల పరిదిలోని హర్యానాయక్ తాండా గ్రామ పంచాయతీలో పంచాయతి కార్యదర్శి అనుమతి లేకుండా గ్రామ పంచాయతి బోర్ మోటర్ తీసుకెళ్ళిన కొర్ర కృష్ణ తండ్రి లక్ష్మణ్ యువకుడిపై తలకొండపల్లి మండలము నందు పంచాయతి కార్యదర్శి స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. పంచాయతి కార్యదర్శి అనుమతి లేకుండా బోర్ మోటర్ తీసుకుళ్ళిన కొర్ర కృష్ణ తండ్రి లక్ష్మణ్ ప్రభుత్వ ఆస్తులకు భంగం కలిగించి సామాజిక మాధ్యమాలలో తప్పుడు ప్రచారం చేసిన యువకునిపై కేసు నమోదు అయిందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె శ్రీకాంత్ తెలిపారు. ఇకపై ఎవరూ కూడా ప్రభుత్వ ఆస్తులకు భంగం కలిగించినా, ప్రభుత్వ విధులకు ఆటంకం కలిగించినా చట్ట పరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తలకొండపల్లి ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

# వ్యకి అదృశ్యంపై కేసు నమోదు

**కేశంపేట, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 24):** కేశంపేట మండలం తూర్పుగడ్డతండాకు చెందిన కేతావత్ థార్యా(51) అనే వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు సీఐ నరహరి తెలిపారు. థార్యా ఈ నెల 21న ఉదయం 10:30 గంటల సమయంలో భార్యతో గొడవపడి ఇంటి నుంచి వెళ్లిపోయాడు. నేటి వరకు తిరిగి రాకపోవడంతో థార్యా కుమారుడు కేతావత్ తుకారాం శుక్రవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ తెలిపారు.


కేతావత్ థార్యా(ఫైల్‌ఫోటో)

# బస్సు ప్రమాద మృత్యుంజయుడు మాడ్గుల మండల కడారి అశోక్

● స్వల్పగాయాలతో బయటపడి క్షేమంగా ఉన్నానని తల్లిదండ్రులకు ఫోన్‌ద్వారా సమాచారం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 24): దేశవ్యాప్తంగా సంచలనం రేపిన కర్నూల్ జిల్లా చిన్నటేకూర్ సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన బస్సు ప్రమాదంలో మాడ్గుల మండలం చందారయన్‌పల్లి గ్రామానికి కడారి పర్వతాలు, బాలమణి దంపతుల కుమారుడు కడారి అశోక్ స్వల్పగాయాలతో బయటపడి మృత్యుంజయుడుగా నిలిచారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అనంతపురంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్న కడారి అశోక్ గురువారం రాత్రి హైద్రాబాద్ నుండి బెంగుళూరు వెళ్తున్న వేమూరి ట్రావెల్స్ బస్సులో అనంతపూర్ వరకు వెళ్తుండగా చిన్నటేకూర్ సమీపంలో ట్రావెల్స్ బస్సు బైక్ ను ఢీకొట్టి ఒక్కసారిగా ట్రావెల్స్ బస్సుకు నిప్పంటుకుని మంటలు చేలరేగినట్లు పసిగట్టిన అశోక్ వెంటనే బస్సు అద్దాలు పగులగొట్టి బయటకు దూకి ప్రాణాలను కాపాడుకున్నట్లు స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో కడారి అశోక్ స్వల్పగాయాలకు గురికాగా ఘటనాస్థలికి చేరుకున్న అధికారులు, సహాయకసిబ్బంది అశోక్‌తో పాటు మిగతా క్షతగాత్రులను కర్నూల్ ప్రభుత్వాసుపత్రికి చేర్పించగా ప్రాథమిక చికిత్స అనంతరం తాను బస్సు ప్రమాదం నుండి ప్రాణాలతో బయటపడి క్షేమంగా ఉన్నానని అశోక్ తన తల్లిదండ్రులకు ఫోన్‌ద్వారా సమాచారం అందించడంతో గ్రామస్థులంతా ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు స్థానికులు వివరించారు.

# ఘనంగా బాల్‌రెడ్డి 68వ జయంతి

● టిడిపి నియోజకవర్గ మాజీ ఇంచార్జీ చింతకింది చక్రపాణి



మంచాల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 24) : మండలంలోని నోముల గ్రామంలో పిఏసిఎస్ మాజీ చైర్మెన్ దివంగత నేత నల్లనాగుల బాల్‌రెడ్డి 68వ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిడిపి నియోజకవర్గ మాజీ ఇంచార్జీ చింతకింది చక్రపాణి మాట్లాడుతూ... దివంగత నేత నల్లనాగుల బాల్‌రెడ్డి మంచాల పిఏసిఎస్ చైర్మెన్‌గా 18 సంవత్సరాలు రైతులకు ఎనలేని సేవలందించారని కొనియాడారు. స్వర్గీయ ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నియోజకవర్గ స్థాయి నాయకునిగా గుర్తింపు పొందాడన్నారు. బడుగు బలహీన వర్గాల పక్షాన నిలిచి వారికి చేదోడు వాదోడుగా ఉండేవారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షుడు మంగళారం యాదయ్య, నాయకులు దండు బాల్‌రాజ్, బండారు మహేష్, కసరమోని బాలయ్య, ఐతరాజు బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# ఫార్మసీ రంగం అపార అవకాశాలతో నిండి ఉంది

**● డాక్టర్ పి. వెంకటేశ్వర్లు ● గీతాంజలి కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో ఘనంగా ఫ్రెషర్స్ ఒరియెంటేషన్ డే**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,/ కీసర, మేజర్ న్యూస్ (అక్టోబర్, 24):**

మేడ్చల్ జిల్లా కీసర మండలం చీర్యాలలోని గీతాంజలి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ 2025–26 విద్యా సంవత్సరానికి సంబంధించిన కొత్త విద్యార్థుల స్వాగత కార్యక్రమం, విద్యార్థి ప్రేరణ (ఒరియెంటేషన్ డే)ను శుక్రవారం కళాశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఫార్మసీ నిపుణుడు, రిటైర్డ్ అసిస్టెంట్ డైరెక్టర్, డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్‌కి చెందిన డాక్టర్ పి. వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు.

ఈ సందర్భంగా డాక్టర్ పి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, "ఫార్మసీ రంగం ఆరోగ్యరంగానికి వెన్నెముక లాంటిది. పరిశోధన, తయారీ, నియంత్రణ, సేవ, ప్రతి విభాగంలో ఫార్మసీ విద్యార్థులకు దేశవ్యాప్తంగా, విదేశాల్లోనూ అపార అవకాశాలు ఉన్నాయి. క్రమశిక్షణ, నిబద్ధత, నైతిక విలువలు ఉన్న విద్యార్థులు ఈ రంగంలో అత్యున్నత స్థాయికి ఎదగగలరు" అని అన్నారు. ఆయన ప్రసంగం విద్యార్థుల్లో నూతన ఉత్సాహం, నమ్మకం నింపింది. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జి.ఆర్. రవీందర్ రెడ్డి, వైస్ చైర్మన్ ఆర్. హరిష్ చంద్ర రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. రవికుమార్, అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. రవికుమార్ మాట్లాడుతూ, గీతాంజలి కాలేజ్ ఫార్మసీ రంగంలో నాణ్యమైన విద్యను అందిస్తూ ప్రతీ ఏడాది విశిష్ట ఫలితాలు సాధిస్తోందని తెలిపారు. విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం, పరిశోధనా దృష్టి, నైతిక విలువలతో సమన్వయంగా ఎదగాలని సూచించారు. చైర్మన్ జి.ఆర్. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించుకుని కృషి చేస్తే సమాజానికి సేవచేసే ఫార్మసిస్టులుగా అవతరించగలరని అన్నారు. కళాశాల అన్ని వసతులను సమకూర్చుతూ, విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడమే తమ లక్ష్యమని తెలిపారు. వైస్ చైర్మన్ ఆర్. హరిష్ చంద్ర రెడ్డి మాట్లాడుతూ, గీతాంజలి ఫార్మసీ విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి, ఆవిష్కరణాత్మక ఆలోచనలకు వేదికగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త విద్యార్థులను సీనియర్లు పూలమాలలతో స్వాగతించారు. తల్లిదండ్రులు, విద్యార్థులు కళాశాల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.



# ప్రొహిబిషన్ & ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే టిఆర్ఆర్



ఎక్సైజ్ సిఐకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే, అడిషనల్ కలెక్టర్.

**పరిగి. మేజర్ న్యూస్ (అక్టోబర్ 24):**

పరిగి మున్సిపాలిటీ పరిధిలోని తుంకుల్ గడ్డలో నూతనంగా రూ.40 లక్షలతో నిర్మించిన ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌ను పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రాం మోహన్ రెడ్డి ఆడిషన్ కలెక్టర్ లింగ్యానాయక్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నూతన ఎక్సైజ్ స్టేషన్ ప్రారంభం తో ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందుతాయని పేర్కొన్నారు.

కల్తీ మద్యం విక్రయం వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బ తింటోందని, ఇటువంటి అక్రమాలను అరికట్టేందుకు అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ప్రజల్లో కల్తీ మద్యం ప్రమాదాలపై అవగాహన కల్పించి దాని నియంత్రణకు అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. అలాగే డ్రగ్స్ బారిన పడి యువత చెడిపోతున్నారని, దానివల్ల వారి జీవితాలు నాశనం అవుతున్నాయని, ఈ సమస్యను తీవ్రంగా పరిగణించి, డ్రగ్స్ నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. డ్రగ్స్ వ్యాప్తిని అరికట్టడంలో కేవలం పోలీసు అధికారులే కాదు, ప్రతి పౌరుడి బాధ్యతగా భావించి ఎక్కడైనా డ్రగ్స్‌కు సంబంధించిన సమా చారం తెలిసిన వెంటనే పోలీస్ అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. మన సమాజాన్ని మనమే బాగు చేసుకోవాలి. డ్రగ్స్ లాంటి చెడు కార్యకలాపాలకు పాల్పడు తున్న వారిని ఉక్కు పాదం మోపి అణచివేయాలి. సమాజం శుభ్రంగా ఉండడం మనందరి బాధ్యత," అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ దశరథ్, జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి విజయభాస్కర్, అసిస్టెంట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, పరిగి ఎక్సైజ్ సీఐ నీరజా దేవి, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే టిఆర్ఆర్..



మాట్లాడుతున్న ఎమ్మెల్యే టిఆర్ఆర్.

# మున్సిపల్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ సుధీర్...

**పలు విభాగలను పరిశీలించిన అదనపు కలెక్టర్ సుధీర్**



మున్సిపల్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన దృశ్యం.

**తాండూరు, మేజర్ న్యూస్ (అక్టోబర్ 24):**

తాండూరు మున్సిపల్ కార్యాలయాన్ని శుక్రవారం నాడు వికారాబాద్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సుధీర్ ఆకస్మిక తనిఖీ చేశారు. మున్సిపల్ కార్యాలయంలోని పలు విభాగలను ఆయన స్వయంగా పరిశీలించారు. ఇందిర మ్మ ఇండ్ల ఆన్లైన్ ప్రక్రియను పరిశీలించారు.ఇండ్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

తాండూరుకు ఇందిరమ్మ ఇండ్ల టార్గెట్ ఎంత ఉంది అని అడుగగా 471ఇండ్ల టార్గెట్ ఉంది అని, ఇందులో 156 మంది లబ్ధిదారులను గుర్తించి ఆన్లైన్ ప్రక్రియ చేపట్టడం జరిగింది అని మున్సిపల్ మేనేజర్ నరేందర్ రెడ్డి అదనపు కలెక్టర్ కు వివరించారు.ఆన్లైన్ ప్రక్రియ ను వెంటనే పూర్తి చేయాలి అని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఆయన వెంట మున్సిపల్ డీ ఈ మణిపాల్, మేనేజర్ నరేందర్ రెడ్డి, శానీటరీ ఇన్స్పెక్టర్ ఉమేష్ కుమార్, ఇంజనీర్ ప్రవీణ్ కుమార్ గౌడ్, తదితరులు ఉన్నారు.

# నర్సిములు నూతన గృహ ప్రవేశం పూజలో పాల్గొన్న పలువురు నేతలు....



**తాండూరు, మేజర్ న్యూస్(అక్టోబర్ 24):** తాండూరు పట్టణ సమీపంలోని పెద్దేముల్ రోడ్ మార్గంలో నూతనంగా నిర్మించిన కాంగ్రెస్ పార్టీ తాండూరు నియోజకవర్గం ఏ బ్లాక్ ప్రెసిడెంట్ లొంకా నర్సిములు నూతన గృహ ప్రవేశం పూజలో శుక్రవారం నాడు పలువురు నేతలు పాల్గొన్నారు. ఈ పూజ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు కరణమ్ పురుషోత్తం రావు, సిద్రాల శ్రీనివాస్. సీనియర్ జర్నలిస్ట్ పంజుగుల రాంచందర్, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్బంగా లొంకా నర్సిములును పలువురు అభినందించారు. అలాగే తాండూరు టౌన్ లోని వినాయక పంక్షన్ హాల్ తో పాటు దుర్గా గ్రాండ్ హొటల్‌లో జరిగిన వివిధ శుభ కార్యక్రమాలల్లో పాల్గొన్న నేతలు నూతన వధువరులను, చిన్నారులను ఆశీర్వాదించారు.

# ఈ నెల 31న దర్గా గంధోత్సవం



పోస్టర్‌ను విడుదల చేస్తున్న మైనారిటీ నాయకులు

కొడంగల్, మేజర్‌న్యూస్ ( అక్టోబరు 24): ఈ నెల 31న మహిబూబ్‌సుభానీ దర్గా గంధోత్సవం నిర్వహించనున్నట్లు మైనారిటీ నాయకులు ఎస్‌ఎం.గౌసన్ తెలిపారు. శుక్రవారం స్థానిక జామే మస్జీద్‌లో గంధోత్సవం పోస్టర్‌ను ముస్లిం మతపెద్దలు, మైనారిటీ నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ నెల 31న జామే మస్జీద్ నుంచి పోలీస్‌స్టేషన్ సమీపంలోని మహిబూబ్ సుభానీ దర్గా వరకు ర్యాలీ నిర్వహించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నవంబరు 1న జామే మస్జీద్‌లో అన్నదాన కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ మన్నాన్ రహెబర్, అబ్దుల్ రషీద్, అబ్దుల్ కరీం, షేక్ ఆదిల్, సర్తాజ్ హుసేన్, సాబెర్ ఖాన్, అమీర్ హుసేన్, మొహ్మద్ అజహర్, షేక్ షంషీర్, ఫేరోజ్‌ఖాన్, మక్సూద్ బీన్ అలీ, సయ్యద్ అర్షద్ అలీ ఖాద్రి, మొహ్మద్ ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థలను ఇతర ప్రాంతాలకు తరలించొద్దు

**జేఏసీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డికి వినతి**



**కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 24):** కొడంగల్‌కు మంజూరైన మెడికల్, వెటర్నరీ కళాశాలలు, ఇంటిగ్రేటేడ్ గురుకులాలను ఇతర ప్రాంతాలకు తరలించకుండా, కొడంగల్‌లోనే ఏర్పాటు చేయాలని కొడంగల్ అభివృద్ధి, పరిరక్షణ ఐక్య కార్యాచరణ కమిటీ కన్వీనర్ లక్ష్మినారాయణగుప్త, కో కన్వీనర్‌లు జీ.సురేశ్‌కుమార్, ఎరన్‌పల్లి శ్రీనివాస్, రమేశ్‌బాబు, భీమరాజ్, సూర్యనాయక్ తదితరులు అన్నారు. శుక్రవారం కొడంగల్‌లో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలో పాల్గొన్న కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డికి వారు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాసంస్థలను ఇతర ప్రాంతాలకు తరలిస్తే ఈ ప్రాంతానికి అన్యాయం జరుగుతుందన్నారు. విద్యాసంస్థలపై స్పష్టమైన వైఖరిని వెల్లడించాలని నినాదాలు చేశారు. విద్యాసంస్థలను కొడంగల్‌లోనే ఏర్పాటు చేస్తున్నామని స్పష్టత ఇచ్చేంత వరకు జేఏసీ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

# లైసెన్స్ సర్వేయర్ల పరీక్ష నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి...

- రేపు లైసెన్స్ సర్వేయర్ల పరీక్ష
- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 24):** జిల్లాలో లైసెన్స్ సర్వేయర్ల పరీక్ష నిర్వహణకు పకడ్బందిగా ఏర్పాట్లు చేయాలనీ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. శుక్రవారం తన చాంబర్ లో సంబంధిత అధికారులతో లైసెన్స్ సర్వేయర్ల పరీక్షల నిర్వహణ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పరీక్ష నిర్వహణకు ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలని తెలిపారు. జిల్లాలో రేపు(ఆదివారము) వికారాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాటశాల (బాలుర) నందు లైసెన్సుడు సర్వేయర్ల అభ్యర్థులు 106 మరియు ఇదివరకు పరీక్ష రాసి ఫెయిల్ అయిన వారు 35 మంది అభ్యర్థులకు పరీక్ష నిర్వహించబడుతుందని తెలిపారు. మొదటి పరీక్ష ఆదివారం ఉదయం 10:00గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు మరియు మధ్యాహ్నం 2. 00 గంటల నుండి సాయంత్రం 5.00 వరకు రెండవ పరీక్ష ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అభ్యర్థులు పరీక్షకు గంట ముందే రావాలని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా పరీక్ష నిర్వహణ సజావుగా జరిగేలా చూడాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జెడ్ పి హెచ్ ఎస్ ఎచ్ ఎం రాజు,ఎస్సై గిరి,ఏడి సర్వే ల్యాండ్ రామ్ రెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ఎస్. ప్రవీణ్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## తాండూరులో ఔట్ డోర్ స్పోర్ట్స్ స్టేడియంకు

# ఐదు కోట్ల నిధులు ఇస్తాం...

- తాండూరు ప్రాంతంలో ఉన్న నీటి పారుదల ప్రాజెక్టు లను పూర్తి చేస్తాం
- ముదిరాజ్ భవన నిర్మాణానికి పూర్తి సహకారం అందిస్తాం
- రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి వెల్లడి



బీసీ భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి.

**తాండూరు, మేజర్ న్యూస్ (అక్టోబర్ 24):** తాండూరులో ఔట్ డోర్ స్పోర్ట్స్ స్టేడియం నిర్మాణానికి ఐదు కోట్ల రూపాయలు కేటాహిస్తాం అని తెలంగాణ రాష్ట్ర క్రీడాలు, యువజన సర్వీసులు, మరియు పశు సమర్థక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు.తాండూరు పట్టణ సమీపంలోని బైపాస్ రోడ్ సమీపంలో యాభై లక్షలరూపాయలతో చేపట్టిన ముదిరాజ్ భవన నిర్మాణానికి శుక్రవారం నాడు మంత్రి శ్రీహరి తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డితో పాటు పలువురి తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం లో మంత్రి మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం అన్నీ రంగాలలో అభివృద్ధి ని సాధిస్తుంది అని అన్నారు.ఇక్కడ నిర్మిస్తున్న బీసీ ముదిరాజ్ భవనం కు పూర్తి సహకారం అందిస్తాం అని అన్నారు.తాండూరు ప్రాంతంలో ఉన్న నీటి పారుదల ప్రాజెక్టు లను పూర్తి చేసి చుపిస్తాం అని పేర్కొన్నారు.బీసీల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎంత గానో కృషి చేస్తుంది అని అన్నారు. యువత స్వయం ఉపాధి కోసం సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు.యువత చెడు వ్యాసనాలు వదిలి మంచి మార్గం వైపు వెళ్ళాలి అని మంత్రి శ్రీహరి పేర్కొన్నారు.తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.... తాండూరు నియోజకవర్గం లో బీసీ లు అధికంగా ఉన్నారు అని గత ఎన్నికల్లో తన గెలుపుకు బీసీ ల పాత్ర కీలకం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.గత ఎన్నికల్లో బీసీ ముదిరాజ్ భవనం నిర్మిస్తా అని హామీ ఇవ్వడం జరిగింది అని ఆ హామీ మేరకు ఇప్పుడు శంకుస్థాపన చేశాము అని అన్నారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలన పామ్ హౌస్‌కే పరిమితం అయ్యాది అని ఎమ్మెల్యే బుయ్యని మండి పడ్డారు.గతంలో అభివృద్ధి అంటే తెల్ల కాగితలకే పరిమితం అయ్యింది అని. ఇప్పుడు అభివృద్ధిని చేసి చూపిస్తున్నాం అని చెప్పారు. గత ప్రభుత్వం హయాంలో మంజూరైనా బైపాస్ రోడ్ పనులు నత్త నడకన సాగయు అని ఇప్పుడు మళ్ళీ 108కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగింది అని అన్నారు.యువత కు ఉపాధి అవకాశాలు కల్పించడం కోసమే ఏటీసీ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమం లో స్పోర్ట్స్ చెర్మన్ శివ సేన, ఫిషరీష్ చెర్మన్ మెట్టు సాయి, ఆర్య వైశ్య కార్పొరేషన్ చెర్మన్ కాల్వ సుజాత, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ మెంబర్ రమేష్ మహారాజ్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు దారసింగ్, డాక్టర్ సంపత్ కుమార్, సురేందర్ రెడ్డి, అదనపు కలెక్టర్ సుదీర్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్. బీసీ సంక్షేమ శాఖ అధికారి మాధవ రెడ్డి,పలువురు పాల్గొన్నారు.



# ఉద్యావన పంటలతో అధికలాభాలు

## పీఏసీఎస్ పీఐసీ చైర్మన్ వెంకట్రామ్‌రెడ్డి



పందిర పంటలను పరిశీలిస్తున్న అధికారులు, రైతులు, నాయకులు

**కందుకూరు, మేజర్‌న్యూస్(అక్టోబర్ 24):** ఉద్యావన పంటలతో తక్కువ ఖర్చుతో అధిక లాభాలు అర్జించవచ్చని పీఏసీఎస్ పీఐసీ చైర్మన్ సత్తినేని వెంకట్రావ్ంరెడ్డి అన్నారు.తెలంగాణ రైతు కమీషన్ చైర్మన్ ఎం.కోదండరెడ్డి ఆదేశానుసారం, కెఎల్ఆర్ అభ్యర్థనతో శుక్రవారం కందుకూరు మండలం లేమూరులో రైతు కమీషన్ అధికారి మహేష్ వ్యవసాయ అధికారులు, ఉద్యావన శాఖ అధికారులు రైతులు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వెంకట్రామ్‌రెడ్డి మాట్లాడుతూ... సంప్రదాయ పంటలైనా వరిపైనే ఆధారపడకుండా ఉద్యానవన పంటలైనా పంట్లతోటలు, కూరగాయల తోటలపై దృష్టి సారించాలని సూచించారు. పాడితో రైతులు అధికలాభాలు పొందవచ్చని తెలిపారు.ప్రభుత్వం అందించే రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.మండలంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యం లో నర్సరీ ఏర్పాటు చేయా లని, పండ్ల తోటలకు ఎకరాకు లక్ష నుండి 3 లక్షలకు పెంచాలని, కూలీల కొరత ఉన్నందున యంత్రాలు అందేవిధంగా చూడాలని రైతులు అర్జీలు అందిస్తూ కోరారు. రైతుల సమస్యలను రైతు కమీషన్ దృష్టికి తీసుకెళ్తానని చైర్మన్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి లావణ్య, ఉద్యానవన శాఖ అధికారి సౌమ్య, మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డి, రాణాప్రతాప్‌రెడ్డి, శ్రీధర్, అదీబ్, అయూబ్, శ్రీనివాస రాజు, రైతులు పాల్గొన్నారు.

# సదరం ఏర్పాటుతో దివ్యాంగులకు ఎంతో మేలు

- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్




**ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్(అక్టోబర్ 24):** సదరం క్యాంపు ఏర్పాటుతో దివ్యాంగులకు ఎంతో మేలు జరుగుతుందని ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రి భవనంలో నూతనంగా ఏర్పాటు చేసిన సదరంశిభిరాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...దివ్యాంగుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పట్టణంలో నూతనంగా సదరంశిభిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అన్ని అవయవాలు ఉన్నవారు తమ పనులను చేసుకునేందుకు అనేక ఇబ్బందుతున్న ఈ కాలంలో దివ్యాంగులు తమ పనులను చేసేకోవాలంటే ఇతరుపై ఆదారపసడాల్సిన పరిస్థితి నెలకొంటుందని అన్నారు. దివ్యాంగులు సదరం క్యాంపుకు వెళ్లి సర్టిఫికెట్లను తెచ్చుకునేందుకు ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే ఇతరుల సహాయాన్ని తీసుకునే పరిస్థితి ఉంటుందన్నారు. సదరం సర్టిఫికెట్ తీసుకునేందుకు కష్టాలు పడుతున్న దివ్యాంగులకోసం సదరం క్యాంపును పట్టణంలోనే ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపదేళ్ల పాలనలో దివ్యాంగులను పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. పాలకులకు, అధికారులకు ఎన్ని విన్నపాలు ఇచ్చినా బుట్టదాఖలయ్యాయే తప్పా దివ్యాంగుల సమస్యలను పరిష్కరించలేదని అన్నారు. ప్రభుత్వాన్ని, మంత్రులను, అధికారులను ఒప్పించి దివ్యాంగులకోసం పట్టణంలో సదరంశిభిరం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అనేక వ్యప్రయాసలతో ఇబ్బందులు పడుతున్న దివ్యాంగులకోసం ఇక్కడ సదరం క్యాంపు ఏర్పాటు చేయడంతో వికలాంగులకు ఇతర ప్రాంతాలకు వెళ్లే ఇబ్బందులు తప్పాయని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సమాఖ్య పీడీ శ్రీలత,డిప్యూటీ డింహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి, సదరం ఇంచార్జీ డాక్టర్ విష్ణువర్ధన్, నాయకులు మహ్మద్ అలీఖాన్‌బాబర్, చెందితిరుపతిరెడ్డి, చల్లాశ్రీకాంత్‌రెడ్డి, బాల్‌రాజ్‌గౌడ్, ఏపీఎం భగవంతు, డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, అరుందతిరెడ్డి, రఘునాయక్, ఎండి,ఇబ్రహిం, ముబారక్‌అలీఖాన్, కరుణాకర్, శ్రీనునాయక్, అశోక్, సయ్యద్‌ఖదీర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు బైకులు ఢీకొని ఓ వ్యక్తి మృతి

**చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 24):** రెండు బైకులు ఢీకొన్న ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన చేవెళ్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై సంతోష్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం....కమ్మెట గ్రామానికి చెందిన దుబ్బలి శ్రీనివాస్(35) ఫేయింటర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. శుక్రవారం ఎన్కేపల్లి చౌరస్తాకు వెళ్లేందుకు బైకుపై ఇంటి నుంచి బయలుదేరాడు. గ్రామ స్టేజీ వద్ద ఎన్కేపల్లి వైపు మలుపుతుండగా శంకర్‌పల్లి వైపు నుంచి వస్తున్న మరో బైక్ బలంగా ఢీకొట్టడంతో ఎగిరిపడి తీవ్ర గాయాలతో శ్రీనివాస్ అక్కడికక్కడే మృతి చెందాడు. మరో బైక్‌పై ఉన్న ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడికి భార్య విజయ ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చేవెళ్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు.



మృతుడు దుబ్బలి శ్రీనివాస్(పాసుఫోటో)

# కాంగ్రెస్ పాలనలోనే పేదలకు న్యాయం

### ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 24) :** పేదల సొంతింటి కల నెరవేరడంతో లబ్ధిదారుల కళ్లలో ఆనందం వెల్లివిరిసిందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డిలు అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని ఘణపూర్, లింగాపూర్ గ్రామాలలో పూర్తయిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమం శుక్రవారం కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిండ్ల ముత్యాల్ యాదవ్, మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, వజ్రేష్ యాదవ్, సుధీర్ రెడ్డి, హరివర్ధన్ రెడ్డిలు పాల్గొని లబ్ధిదారులతో కలిసి రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశం నిర్వహించారు. అనంతరం నూతన వస్త్రాలు అందజేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రజా పాలనలోనే అన్ని వర్గాల



సంక్షేమం సాధ్యమని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదల సొంతింటి కల నెరవేరిందని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పేరుతో ప్రజలను ఏళ్ల తరబడి మోసం చేసిందని, దళారులకు, అనర్హులకు ఇండ్లు కేటాయించిందని విమర్శించారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పోచారం మున్సిపాలిటీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మెట్టు గణేష్ యాదవ్, ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిలుగూరి మచ్చేందర్ రెడ్డి, కీసర గుట్ట ట్రస్టు డైరెక్టర్ లు సగ్గు అనిత శ్రీనివాస్, సామల అమరేందర్, ఘట్‌కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్, ఘణపూర్ మాజీ సర్పంచ్‌లు బద్దం గోపాల్ రెడ్డి, వేముల మమత మహేష్ గౌడ్, నానావత్ రూప్ సింగ్ నాయక్, నాయకులు కొంతం అంజి రెడ్డి, బొక్క ప్రభాకర్ రెడ్డి, గర్జకుంట నర్సింహా, నానావత్ సురేష్ నాయక్, నానావత్ శివాజీ నాయక్, వేముల సత్తయ్య గౌడ్, వేముల పరమేష్ గౌడ్, వేముల రాజు గౌడ్, పోలగోని సహదేవ్ గౌడ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# గోరక్షకుడిపై కాల్పుల ఘటనపై బీజేపీ ఆగ్రహం

### కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పణ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్, 24): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ మండల పరిధిలో గోవులను అక్రమంగా తరలిస్తుండగా అడ్డుకున్న గోరక్షకుడు సోను (ప్రశాంత్)పై గుర్తు తెలియని వ్యక్తులు కాల్పులు జరపడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపింది. ఈ ఘటన హిందూ సమాజంలో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తించింది. హిందూ ధర్మాన్ని అవమానపరచే ఈ చర్యపై బీజేపీ నేతలు ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు.

ఈ నేపథ్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బీజేపీ అర్బన్ అధ్యక్షుడు డా. ఎస్. మల్లారెడ్డి, రూరల్ అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీజేపీ బృందం శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించింది. గోవులను రక్షించాలనే ధర్మపరమైన ఉద్దేశంతో ముందుకు వచ్చిన కార్యకర్తపై కాల్పులు జరగడం హిందూ మనోభావాలపై ప్రత్యక్ష దాడి అని నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రభుత్వం, పోలీసులు వెంటనే స్పందించి నిందితులను పట్టుకోవాలని బీజేపీ డిమాండ్ చేసింది. కాల్పులు జరిపిన నిందితుల్లో ఓ వ్యక్తి ఓల్డ్ సిటీకి చెందిన ఇబ్రహీం అని



గుర్తించినప్పటికీ ప్రభుత్వం మౌనంగా ఉందని వారు ఆరోపించారు. ఈ మౌనం ఎంఐఎం, కాంగ్రెస్ మధ్య ఉన్న రాజకీయ స్నేహబంధానికి సంకేతమని బీజేపీ నేతలు వ్యాఖ్యానించారు.

వినతిపత్రంలో గోరక్షకుడిపై కాల్పులు చేసిన నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని, దౌర్జన్యాలలో పాల్పడుతున్న ఎంఐఎం సమూహ దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని, రాష్ట్రవ్యాప్తంగా గోవులను అక్రమంగా తరలించే మాఫియాపై ప్రత్యేక దళం ఏర్పాటు చేయాలని బీజేపీ నేతలు డిమాండ్ చేశారు. గోరక్షకులకు రక్షణ కల్పించాలని, చట్టపరమైన భద్రతను నిర్ధారించాలని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.

రాష్ట్రంలో గన్ కల్చర్ పెరుగుతోందని, పెట్టుబడిదారులు, వ్యాపారులు, రైతులు, సాధారణ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని బీజేపీ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి హింసాత్మక సంఘటనలు జరగకుండా ప్రభుత్వం కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

స్థానిక పోలీసులు విచారణ ప్రారంభించినప్పటికీ అధికారిక నివేదిక వెలువడకపోవడంతో ప్రజలు ఆత్రుతగా ఎదురుచూస్తున్నారని వారు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా బీజేపీ మాజీ అధ్యక్షుడు రామిడి హన్మంత్ రెడ్డి, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శులు జిల్లాల తిరుమల్ రెడ్డి, విజ్ఞేష్, జిల్లా నాయకులు కృష్ణా రెడ్డి, మల్లారెడ్డి, షామీర్‌పేట, తూముకుంట బీజేపీ అధ్యక్షులు కొర్వి కృష్ణ, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కుల్కచర్ల పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం...

### • కుల్కచర్ల ఎస్ఐ రమేష్ కుమార్

**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 24):** శాంతి భద్రతల పరిరక్షణలో అమరులైన పోలీసుల త్యాగాలు,సేవలు భావితరాలకు పూర్తిగా నిలుస్తాయని కుల్కచర్ల ఎస్ఐ రమేష్ కుమార్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం కుల్కచర్ల పోలీస్ స్టేషన్ ఆవరణలో స్థానిక శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులకు ఎస్ఐ రమేష్ కుమార్ ఓపెన్ హౌస్ నిర్వహించారు. పోలీస్ స్టేషన్ నిర్వహణ, పోలీసులు నిర్వహించే విధులు, క్రిమినల్ డేటా నిర్వహణ, కేసులు, శిక్షలు,ఆయుధాల పనితీరు, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల కలిగే నష్టాలపై,మత్తు పదార్థాలు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అర్చన, కరస్పాండెంట్ విజయ్ కుమార్ రెడ్డి, స్టేషన్




రైటర్ శంకరయ్య, రిసెప్షనిస్ట్ మహాదేవి,పోలీసు సిబ్బంది ఆంజనేయులు, శ్రీనివాస్, భూపాల్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ చొరవతో కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధి

### కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి



**కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 24):** సీఎం రేవంత్‌రెడ్డి చొరవతో కొడంగల్ నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకువెళ్తుందని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి అన్నారు. శుక్రవారం కొడంగల్‌లో పలు అభివృద్ధి పనులకు అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. కొడంగల్‌లో డివైడర్ నిర్మాణం, మార్కెట్ కమిటీ కార్యాలయ భవన నిర్మాణం, డిగ్రీ కళాశాల ఆవరణలో క్రీడా మైదానం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానిక కడా కార్యాలయంలో శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధిలో ఇళ్లు కోల్పోతున్న వారికి జిల్లా అదనపు కలెక్టల్ లింగ్యానాయక్, కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ రాంబాబు, మున్సిపల్ కమిషనర్ బలరామ్‌నాయక్ తదితరులతో కలిసి నష్టపరిహారం చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చొరవతో కొడంగల్ అభివృద్ధికి కోట్లాది రూపాలయ నిధులు మంజూర్ అవుతున్నాయన్నారు. అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ సహకరించాలన్నారు. కొడంగల్‌ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో సీఎం రేవంత్‌రెడ్డి పని చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌లు రాజేశ్‌రెడ్డి, వార్ల విజయ్‌కుమార్, మాజీ ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్యగౌడ్, వైస్ చైర్మన్ వేణుగోపాల్, పీఏసీఎస్ చైర్మన్ కటకం శివకుమార్‌గుప్త, టీపీసీసీ ప్రతినిధి ఎండీ.యూసుఫ్, యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి కృష్ణంరాజు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎన్.ప్రశాంత్, నర్సిములుగౌడ్, ఆవుటి శేఖర్, పట్టణ అధ్యక్షుడు నయీమ్, నాయకులు ఆసిఫ్‌ఖాన్, శంకర్‌నాయక్, సయ్యద్ అంజద్, శ్రీనివాస్‌రెడ్డి, శంకర్‌నాయక్, రామ్‌రెడ్డి, నర్సిములునాయుడు, రాం చంద్రారెడ్డి, వెంకట్రాములుగౌడ్, మల్లికార్జున్, కృష్ణంరాజు, రాము, రమేశ్, అశ్వాఖ్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు...

### డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి



**నూతన ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు**

**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 24)** అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి పేర్కొన్నారు. కుల్కచర్ల మండల కేంద్రంలోని ఊరడి లక్ష్మికి మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణానికి గురువారం భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

పేద ప్రజల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వర్తింప చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య, మాజీ ఎంపిటిసి చెలిమిళ్ళ ఆనందం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తమ్మలి రామచంద్రయ్య, నాగని ఎల్లయ్య, నాయకులు ఊరడి వెంకటయ్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొమ్ము శ్రీనివాస్, మిద్దె భీమయ్య, ఐలగారి కృష్ణయ్య, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

● రైతుల సౌలభ్యం కోసం పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం..

● తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి





**యాలాల,మేజర్ న్యూస్(అక్టోబర్ 24):** సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభించిన తాండూరు శాసనసభ్యులు, బుయ్యని మనోహర్ రెడ్డి రైతుల సంక్షేమం ప్రభుత్వం ప్రత్యేకంగా లక్ష్మీనారాయణ పూర్ మారుతీ కాటన్ మిల్ లో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాలను రైతులు పూర్తిగా వినియోగించుకోవాలని ఆయన కోరారు.దళారుల బారిన పడి నష్టపోకుండా ,ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొందేందుకు ఈ కేంద్రం గొప్ప వేదికలని ఆయన స్పష్టం చేశారు.రైతులు తమ పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి,ప్రభుత్వం కల్పించిన ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు,అగ్గనూర్ రోడ్డు మార్గంలో మారుతీ కాటన్ మిల్ ప్రాంగణంలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (CCI) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.పత్తి కొనుగోలు కేంద్రాల ఏర్పాటు ద్వారా ప్రభుత్వం రైతన్నలకు అండగా నిలుస్తోందని తెలిపారు. ముఖ్యంగా,పత్తికి క్వింటాలుకు కనీస మద్దతు ధర రూ. 8110 అందిస్తున్నట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....

రైతులు నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ తమ పంటను కేంద్రాలకు తీసుకురావాలని,తద్వారా ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్వరితగతిన కొనుగోలు ప్రక్రియ పూర్తవుతుందని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోసం అనేక పథకాలను అమలు చేస్తుందని,పంట కొనుగోళ్లలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి,యాలాల సహకార సంఘం చైర్మన్ సురేందర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అగ్గనూర్ వీరేశం,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

# వంటకాలు-సంస్కృతులు విద్యార్థుల్లో ఐక్యతా స్ఫూర్తి

**: హెూలీ మేరీ చైర్మన్ సిద్దార్థ రెడ్డి**

**● ఫుడ్ ఫెస్టివల్, ట్రెడిషనల్ డేలో హెూలీమేరీ విద్యార్థుల ప్రతిభా ప్రదర్శన**

**● సాంప్రదాయాల వైభవంలో విద్యార్థుల ఉత్సాహం**



కీసర, మేజర్ న్యూస్ (అక్టోబర్, 24):

కీసర మండలం బోగారం గ్రామంలోని హెూలీ మేరీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ %డ% సైన్స్ కళాశాలలో శుక్రవారం ఫుడ్ ఫెస్టివల్ మరియు ట్రడిషనల్ డే ఉత్సవాలు ఘనంగా జరిగాయి. కళాశాల ప్రాంగణం విద్యార్థుల సందడితో, వంటకాల సువాసనలతో, రంగురంగుల సాంప్రదాయ దుస్తులతో కళకళలాడింది. విద్యార్థుల సృజనాత్మకత, సాంస్కృతిక వైవిధ్యాన్ని



ప్రతిబింబించేలా ఈ వేడుకలు ఉత్సాహంగా సాగాయి.

ఈ కార్యక్రమాన్ని కళాశాల ఫౌండర్ చైర్మన్ డాక్టర్. అరమిండ వర ప్రసాద్ రెడ్డి దీపప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఫుడ్ స్టాల్స్ ప్రారంభోత్సవాన్ని ఫౌండర్ సెక్రటరీ డాక్టర్. అరమిండ విజయశారదా రెడ్డి నిర్వహించారు. ముఖ్య అతిథిగా కళాశాల చైర్మన్ డాక్టర్. అరమిండ సిద్దార్థ రెడ్డి హాజరయ్యారు.

**"ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీస్తాయి":**

కళాశాల ఫౌండర్ చైర్మన్ డా. వర ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, "ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయి. బాహ్య ప్రపంచంలో ఎలా మెలగాలో, ఎలా మాట్లాడాలో నేర్పుతాయి. వ్యాపార దృక్పథం, సామాజిక అవగాహన పెంపొందించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయి" అని పేర్కొన్నారు.

**"ఫుడ్ ఫెస్టివల్ ద్వారా సంస్కృతుల పరిచయం":**

ఫౌండర్ సెక్రటరీ డా. విజయశారదా రెడ్డి మాట్లాడుతూ, "విద్యార్థులు ఫుడ్ ఫెస్టివల్, ట్రడిషనల్ డే ఉత్సవాల ద్వారా వివిధ రాష్ట్రాల వంటకాలు, సంస్కృతులు తెలుసుకుంటారు. భవిష్యత్తులో వివిధ దేశాలు, రాష్ట్రాల్లో పనిచేసే సమయంలో ఈ అనుభవం వారికి ఎంతో ఉపయోగపడుతుంది" అని తెలిపారు.

చైర్మన్ సిద్దార్థ్ రెడ్డి సూచన: "సాంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించాలి":

కళాశాల చైర్మన్ డా. అరమింద సిద్దార్థ రెడ్డి మాట్లాడుతూ, "చదువుతో పాటు సాంస్కృతిక విలువలపై అవగాహన విద్యార్థుల్లో పెరగాలి. విద్యార్థులు ఫుడ్ స్టాల్స్ సందర్శించి స్వయంగా సిద్ధం చేసిన వంటకా లను రుచి చూడాలి. ఇది వారిలో సమిష్టి భావన, సాంస్కృతిక ఐక్యతను పెంపొందిస్తుంది" అన్నారు. అనంతరం ఆయన సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించి విద్యార్థుల ప్రదర్శనలను తిలకించారు. పాటలు, నృత్యాలతో విద్యార్థులు ప్రేక్షకులను అలరించారు.

ఉత్సాహభరిత వాతావరణంలో సాగిన ఈ వేడుకల్లో విద్యార్థుల పాటలు, నృత్యాలతో తమ ప్రతిభను ప్రదర్శించారు. కళాశాల ప్రాంగణం ఆనందోత్సా హాలతో మారుమ్రోగింది.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్. జె.బి.వి. సుబ్రహ్మణ్యం, డీన్ డాక్టర్. పి. చంద్రశేఖర్, శాఖాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## అనంతగిరి ట్రయల్ రన్ టీ షర్ట్, మెడల్ ఆవిష్కరించిన

# స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్...

## ఈనెల 26న అనంతగిరి ట్రయల్ రన్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 24):** తెలంగాణ రన్నర్స్ ఆధ్వర్యంలో ఈనెల 26 న అనంతగిరి గుట్ట మీద జరిగే "అనంతగిరి ట్రయల్ రన్" కు సంబంధించిన టీ షర్ట్ మరియు మెడల్ ను శుక్రవారం స్పీకర్ గడ్డం ప్రసాద్ తన అధికార నివాసంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఉన్నారు.




# ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య..



శామీర్ పేట, మేజర్ న్యూస్ (అక్టోబర్, 24):

మద్యానికి బానిసైన ఓ వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న విషాద ఘటన జినోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం తుర్కపల్లి గ్రామానికి చెందిన నార్ల మల్లేష్ (38) కు మూడు చింతల పల్లి మున్సిపాలిటీ ఉద్దెమర్రి గ్రామానికి చెందిన లావణ్య (చంద్రకళ) భార్య. వీరికి ఇద్దరు సంతానం ఉన్నారు. మల్లేష్ కొంతకాలంగా మద్యానికి బానిసై ఏ పని చేయకపోవడంతో దంపతుల మధ్య తరచూ తగాదాలు జరిగేవి. ఈ నెల 23న లావణ్య, "ఏ పని చేయకుంటే పిల్లలను ఎలా పోషిస్తావు?" అని ప్రశ్నించడంతో మల్లేష్ కోపంతో ఇంటి నుంచి వెళ్లిపోయాడు. తరువాత అతన్ని వెతికిన కుటుంబ సభ్యులు రాత్రి ఆలస్యంగా తుర్కపల్లి గ్రామంలోని మేకల కుంట సమీపంలో చెట్టుకు ఉరి వేసుకుని మృతిచెందిన మల్లేష్‌ను గుర్తించారు. సమాచారం అందుకున్న జినోమ్ వ్యాలీ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

## ఆరుట్లలో రౌండ్ టేబుల్ సమావేశం



**మంచాల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 24) :** బీసీ వర్గాలకు 42 శాతం రిజర్వేషన్‌లు అమలు చేయాలని కోరుతూ.. శుక్రవారం మ ండలంలోని ఆరుట్ల గ్రామంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. పలువురు మాట్లాడుతూ... బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టి ఆమోదించాలని డిమాండ్ చేశారు. బీసీలకు 42శాతం అమలు కాకుండా కొన్ని శక్తులు అడ్డుపడుతున్నాయని ఆరోపించారు. తరతరాలుగా అణచివేత, వివక్షతకు గురౌవుతున్న బీసీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే 42 శాతం రిజర్వేషన్లు అమలు కావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో ప్రజా సంఘాల నాయకుడు కంబాలపల్లి భాస్కర్, మాజీ ఎంపీటీసీ చీరాల రమేష్, కాంగ్రెస్ నాయకులు బుగ్గరాములు, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండీ సలాం, ఎండీ యూసుబ్ అలీ, అడ్వకేట్ మంకు మురళి, మాడ్గుల కృష్ణ గౌడ్, గుడిమల్ల చంద్రయ్య, అనంగళ్ల పరమేష్, దామెర భూపాల్, చిందం జంగయ్య, శ్రీశైలం, ఊదరి నరసంహ, మంకు వినోద్, నూకం సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# గిరిజన, బంజారాల ఆరాధ్య దైవం తుల్జాభవానీ

- అమ్మవారి అనుగ్రహంతో ప్రజలంతా సుభిక్షంగా వుండాలి
- తుల్జాభవానీ విగ్రహప్రతిష్టాపణోత్సవాల్లో కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి, ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్‌నాయక్

**కడ్తాల్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 24):** గిరిజన, బంజారాల ఆరాధ్య దైవం తుల్జాభవానీ మాత అని, అమ్మవారి అనుగ్రహంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి, ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్‌నాయక్ ఆకాంక్షించారు. దైవ కార్యక్రమాలు, ఆధ్యాత్మిక పెంపుకు తనవంతు సంపూర్ణ సహకారం ఉంటుందని, కాన్గుబావితాండ తుల్జాభవానీ ఆలయాభివృద్ధికి ఎల్లవేళలా తోడ్పాటునిస్తానని ఆయన పేర్కొన్నారు. కడ్తాల్ మండలం గాన్గుమర్లతాండ గ్రామపంచాయతి పరిధిలోని కాన్గుబావితాండలో నూతనంగా నిర్మించిన తుల్జాభవానీ ఆలయంలో శుక్రవారం విగ్రహ ప్రతిష్టాపణోత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ జడ్‌పిటిసి దశరథ్‌నాయక్, స్థానిక నాయకులతో కలిసి హాజరై అమ్మవారికి పరత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య పారాయణం, మండప పూజ, ప్రధాన హోమాలు నిర్వహించారు. అనంతరం తుల్జాభవానీ మాత విగ్రహ ప్రతిష్టను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరై మాజీ జడ్‌పిటిసిని ఆలయకమిటి, ఉత్సవ నిర్వాహకులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.



తుల్జాభవానీ మాత పూజల్లో మాజీ జడ్‌పిటిసి దశరథ్‌నాయక్, నాయకులు

ఈ కార్యక్రమంలో ఆలయకమిటి సభ్యులు, ఉత్సవ నిర్వాహకులు, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు బోజ్య మహారాజ్, భిక్య నాయక్, రాములు నాయక్, సేవ్యనాయక్, పాండు నాయక్, శంకర్‌నాయక్, లక్ష్మణ్ నాయక్, రాజు నాయక్, శీను నాయక్, టిక్ లాల్ నాయక్, నరేష్ నాయక్, జాన్యా నాయక్, రూప్‌సింగ్ నాయక్, శ్రీను, అంజి, రాజు, రవి, రెడ్యా, బిచ్యా, హరియా, జగన్, చందర్, స్థానిక మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## షాద్‌నగర్ జాగృతి ఇంచార్జ్‌గా సీమల రమేష్



కేశంపేట, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 24): తెలంగాణ జాగృతి షాద్‌నగర్ ఇంచార్జ్‌గా కేశంపేట మండలం కాకునూరు గ్రామానికి చెందిన సీమల రమేష్ కురుమ నియమితుల య్యారు. రమేష్‌కు శుక్రవారం రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నియామకపత్రాన్ని అందజేశారు. రమేష్ నియామకం పట్ల మండల జాగృతి నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# అధికారుల అత్యుత్సాహం

- స్టేటస్‌కో ఉన్నా భూమి మార్చేశారు
- ఆన్‌లైన్‌లో ఇతరులకు కట్టబెట్టిన పదిగుంటల భూమి
- హైకోర్టును ఆశ్రయించిన బాధితుడు
- కోర్టు డైరక్షన్‌ను అమలు చేయకుండా కాలయాపన
- రెవెన్యూ కార్యాలయాల చుట్టూ బాధితుడి ప్రదక్షణలు



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 24): రెవెన్యూ అధికారుల అత్యుత్సాహం రైతులకు శాపంగా మారుతుంది. భూములకు సంబందించిన తగాదాలు ఉన్నప్పుడు న్యాయం కోసం బాదితులు కోర్టులను ఆశ్రయించడం సహజం. రికార్డుల పరిశీలన తరువాత కోర్టులు అందుకు సంబందించిన పలు ఆర్డర్‌లను జారీచేస్తుంది. ఆ ఉత్తర్వుల ఆధారంగా బాధితుడితో పాటుగా అధికారులు స్పందించాల్సి ఉంటుంది. ముఖ్యంగా కోర్టులు జారీ చేసే స్టేటస్‌కో ఆర్టర్ వంటివి ఉన్నప్పుడు ఆ సమయానికి ఉన్న రికార్టులు, పోజీషన్ వంటివి యథాతదంగా కొనసాగడంతో పాటుగా స్టేటస్‌కో ఆర్డర్ ఉన్న సమయంలో అధికారులు తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు రికార్డుల్లో ఎలాంటి మార్పులు చేయడానికి వీలులేదు. కాని ఈ రెవెన్యూ కార్యాలయ అధికారులు మాత్రం కోర్టు స్టేటస్‌కో ఆర్డర్ ఉండగానే బాధితుడికి చెందిన భూమిని అతనికి తెలియకుండాగానే ఇంకొక వ్యక్తి పేరుపై మార్చేశారు. ఇది తెలుసుకుని ఖంగుతిన్న సదరు బాధిత రైతు హైకోర్టును ఆశ్రయించి తన గోడు వెల్లబోసుకోగా కోర్టు భాధితుడి పక్షాన ఉత్తర్వులు జారీ చేసింది. రెవెన్యూ అధికారులు భూమి ఇతరుల పేరు మీద మారుస్తూ ఇచ్చిన ప్రోసీడింగ్‌ను రద్దు చేయాలని ఉత్తర్వులు ఇవ్వగా అది అమలు చేయకుండా అధికారులు కాలయాపన చేస్తున్న విషయం ఫరూఖ్‌నగర్ తహశీల్దార్ కార్యాలయంలో వెలుగు చూసింది. వివరాల్లోనికి వెల్లగా ఫరూఖ్‌నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామ శివారులో సర్వే నెంబరు 212అ1లో 20 గుంటల భూమిని బిజ్జు రాజశేఖర్ అనే వ్యక్తి కోటేశ్వరమ్మ నుండి 2023 జనవరిలో రిజిస్టేషన్ చేసుకున్నాడు. రైతుకు నూతన పాస్‌బుక్‌తో పాటుగా ఆన్‌లైన్ రికార్డులో పట్టాదారుగా నమోదయ్యాడు. అంతేకాదు బ్యాంకులో క్రాఫ్‌లోన్ కూడా తీసుకున్నాడు. కాలక్రమేనా గ్రామానికి చెందిన కొంతమంది భూమి విషయంలో తగాదా చేస్తుంటే సదురు రైతు కోర్టును ఆశ్రయించగా మార్చి 2025లో స్టేటస్కో ఆర్డర్ ఇచ్చింది. అయితే స్టేటస్‌కో ఆర్డర్ ఉండగానే రెవెన్యూ అధికారులు రైతు బిజ్జు రాజశేఖర్‌కు ఉన్న 20 గుంటల భూమిలో నుండి పది గుంటల భూమిని జులై 2025లో ఇతర వ్యక్తి పేరుపై మార్పిడి చేశారు. ఈ విషయం తెలుసుకున్న సదరు రైతు వెంటనే గౌరవ హైకోర్టును ఆశ్రయించగా 25849/2025 ద్వారా సదరు ప్రోసిడింగ్‌లను రద్దు చేయాలని 1సెప్టెంబరు 2025లో ఆర్డర్ ఇచ్చింది. సదరు కోర్టు ఆర్డర్ తీసుకుని నేటకి అదికారుల చుట్టూ తిరగడం సదరు రైతుకు నిత్యకృత్యంగా మారింది. అసలు కోర్టు స్టెటస్‌కో ఆర్డర్ ఉన్నప్పుడు అధికారులు రికార్డులు ఎందుకు మార్చాల్సి వచ్చింది ? చివరకు న్యాయ పోరాటం చేసి హైకోర్టు డైరక్ష న్ పొందినా అది అమలు చేయడానికి అధికారులు ఎందుకు జాప్యం చేస్తున్నారనే విషయం ప్రస్తుతం ప్రశ్నార్ధకంగా మారింది.

**కోర్టు ఉత్తర్వులను దిక్కరించారు...**
**– బాధిత రైతు రాజశేఖర్**



నేను కష్టపడి కొనుగోలు చేసిన భూమిని స్వాదీనం చేసుకోవాలని కొంతమంది ప్రయత్నిస్తున్నారు. ఈ విషయంపై కోర్టును ఆశ్రయిస్తే స్టేటస్‌కో విదించింది. అయినప్పటికి అధికారులు నా భూమిలో నుండి కొంత బాగాన్ని ఇతరుల పేరుపై మార్చారు. హైకోర్టుకు వెల్లి అధికారులు చేసిన తప్పును సవరించాలని డైరక్షన్ తెచ్చినా వారిలో చలనం లేదు. కోర్టు అర్డర్‌లు అంటే అధికారులు చిన్నచూపు చూస్తున్నారు. ఈ విషయంలో న్యాయపోరాటానికి సిద్దంగా ఉన్నా..

## యువతను ఉద్యోగ అవకాశాలను పెంపొందించడంలో కృషి చేస్తా...

- విద్యా, విజ్ఞానం లక్ష్యమే ధ్యేయంగా సాంకేతిక, సాంస్కృతిక, క్రీడా రంగాల్లో గ్రామాన్ని ముందుకు తీసుకెళ్తానంటున్న గోరటి వెంకటేశం...



**యాచారం, మేజర్ న్యూస్ ( అక్టోబర్ 24):** ప్రజల సమస్యలు తీర్చడంలో తన శక్తి వంచన లేకుండా, ఉద్యోగ భాద్యతగా నిరంతరం పని చేస్తానని,తనను నందివనపర్తి ప్రజలు ఆశీర్వదించాలని గోరటి వెంకటేశం కోరుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ లో భాగంగా యాచారం మండలం నందివనపర్తి గ్రామంలో ఎస్సీ రిజర్వేషన్ రావడంతో గ్రామానికి చెందిన గోరటి వెంకటేశం ఎన్నికల బరిలో ఉంటున్నట్లు, రాజ్యాంగ పరంగా తన హక్కును సద్వినియోగం చేసుకోనున్నట్లు తెలిపారు. శుక్రవారం రోజు మండల కేంద్రం లో విలేకర్ల సమావేశం నిర్వహించిన గోరటి వెంకటేశం మాట్లాడుతూ... రాజ్యాంగపరంగా వచ్చిన అవకాశాన్ని వినియోగించుకొని గ్రామ అభివృద్ధి లో పాలుపంచుకోవడానికి స్థానిక ఎన్నిక బరిలో నిల్చోవడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. సాంకేతిక ఉన్నత విద్యను అభ్యసించి, ఉన్నత ఉద్యోగాల్లో రాణించానని, దేశంలోని పలు రాష్ట్రాల్లో, విదేశాల్లో ఉద్యోగ రంగంలో తనకంటూ ఒక స్థానం సంపాదించుకున్నానని అన్నారు. చదువు విలువ తనకు తెలుసని, చదువుకుంటే భవిష్యత్తు గొప్పగా మారుతుందన్న ఉద్దేశంతో తన గ్రామాన్ని విద్యారంగంలో ముందుకు తీసుకుపోవడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అందుకోసం గ్రామంలో ప్రాథమిక విద్య చదువుతున్న విద్యార్థుల నుంచే చదువుపై ఆసక్తి పెరిగేలా, నైపుణ్యాన్ని పెంచుకునే విధంగా కంప్యూటర్ విద్యను ప్రోత్సహిస్తానని తెలిపారు. గ్రామాల్లోని ప్రతి కమ్యూనిటీ భవనాల్లో కంప్యూటర్లు అందించి, గ్రామంలో ఉండే విద్యావంతులైన విద్యార్థులచే శిక్షణ తరగతులు ఏర్పాటు చేసి విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ అందిస్తానని, శిక్షణ ఇచ్చిన విద్యావంతులైన గ్రామస్తులకు వేతనాలు అందించే దిశగా ప్రయత్నం చేస్తామన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని, విద్యార్థులు, యువతలో ఉన్న టాలెంట్ ను వెలికి తీసే ప్రతి ఒక్క కళ కు రూపుదిద్దేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. విద్యార్థులకు సాయంత్రం ట్యూషన్, గ్రామ లైబ్రరీ, క్రీడా సామాగ్రితో సమకూరిన అవుట్డోర్, ఇండోర్ ఆటలను ఆడిస్తూ, టోర్నమెంట్లు నిర్వహించి క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీస్తానని తెలిపారు. అన్ని రంగాల్లో గ్రామ పెద్దలు, గ్రామస్థుల సలహాలు, సూచనలు పాటిస్తూ గ్రామాన్ని ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా పనిచేస్తానని, నంది వనపర్తి గ్రామ ప్రజలు తనను ఆశీర్వదించాలని గోరటి వెంకటేశం నంది వనపర్తి ప్రజలను కోరారు. నిరుద్యోగ యువత కోసం ప్రత్యేక సలహా, నైపుణ్యాన్ని పెంపొందించే విద్యావేత్తలను, వక్తలను పిలిపించి వారిలో చైతన్యం నింపే విధంగా చర్యలు తీసుకుని, ఉద్యోగం వచ్చేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. నంది వనపర్తి ప్రజలు చైతన్యంతో ఆలోచించి తనకు సహకరించాలని కోరారు.